# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ సంపుటి :02 సంచిక : 107 పేజీలు :08 ఎడిటర్ వి శ్రీనివాసరావు శనివారం జులై 05 2025




## వచ్చే ఎన్నికల్లో
# 100 అసెంబ్లీ సీట్లు గెలుస్తాం

### ఒక్క సీటు తగ్గినా పూర్తి బాధ్యత తనదేనని వెల్లడి

-మూడు రంగుల జెండాతో కల్వకుంట్ల గడీల పాలనకు చరమగీతం పాడామన్న ముఖ్యమంత్రి

-కాంగ్రెస్ నేతలంతా ఐక్యంగా ఉన్నారని, పాలన నిలకడగా సాగుతోందని వ్యాఖ్య

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఈ గణాంకాలపై చర్చకు ఎవరైనా రావొచ్చని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎవరైనా చర్చకు సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగాల సంఖ్యలో ఒక్కటి తగ్గినా తాను కాళ్ళు మొక్కి పదవి నుండి తప్పుకుంటానని అన్నారు.హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ 100 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి తిరిగి అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ ఒక్క స్థానం తగ్గినా దానికి తానే పూర్తి బాధ్యత వహిస్తానని ప్రకటించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దికాలమే ఉంటుందని విమర్శించిన వారి అంచనాలను తలకిందులు చేస్తూ, పార్టీ నాయకులంతా ఐక్యంగా ప్రజాపాలన అందిస్తున్నారని తెలిపారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కేవరకు తాను విశ్రమించబోనని హామీ ఇచ్చారు.తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, 18 నెలల్లోనే రూ.1.04 లక్షల కోట్లు ఖర్చు చేసిందని రేవంత్ రెడ్డి వివరించారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని, కానీ తాము 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తు చేశారు.రైతు భరోసా విషయంలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఆశించారని, కానీ వారి ఆశలు నెరవేరలేదని అన్నారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోనే కులగణన, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలను పూర్తి చేశామని చెప్పారు. మూడు రంగుల జెండాతో కల్వకుంట్ల గడీల పాలనను కూల్చివేసి, ప్రతి హృదయాన్ని స్పృశిస్తూ పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు.

# పార్టీని వీడినా నష్టం లేదు:

-తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు హెచ్చరిక



2

## ఆసుపత్రి నుంచే కేసీఆర్
# రాజకీయ సమీక్ష..

### ప్రజా సమస్యలపై నేతలతో చర్చ



2

## తెలంగాణలో 13 పార్టీలకు
# ఈసీ షాక్..
### గుర్తింపు రద్దుకు రంగం సిద్ధం!

-తెలంగాణలో 13 రాజకీయ పార్టీలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు

-గత ఆరేళ్లుగా ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకపోవడమే కారణం

-గుర్తింపు ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశం

-జిల్లా కలెక్టర్ల ద్వారా పార్టీలకు షోకాజ్ నోటీసులు జారీ

-ఈ నెల 10 లోపు నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచన




2

## 50 ఏళ్లలో ఒక్క బీసీనైనా
# సీఎం చేశారా?

### -: కాంగ్రెస్‌పై బండి సంజయ్ ఫైర్

-రాష్ట్ర కేబినెట్ లో బీసీలకు తగినన్ని మంత్రి పదవులు ఇవ్వలేదని విమర్శ

ఆరు గ్యారెంటీల అమలులో విఫలమయ్యారని మండిపాటు- ప్రజలు బీజేపీవైపు మొగ్గు చూపుతున్నారని వ్యాఖ్య

కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన సభపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ సభ పేరును 'సామాజిక అన్యాయ సమర భేరి'గా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. ఏ అర్హతతో కాంగ్రెస్ పార్టీ సమర భేరి నిర్వహిస్తోందని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీ నేతకైనా ప్రధాని పదవి ఇచ్చిందా? కనీసం ఒక్క బీసీనైనా ముఖ్యమంత్రిని చేసిందా?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు కేబినెట్‌లో ఎన్ని మంత్రి పదవులు కేటాయించారని ఆయన నిలదీశారు. పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి ఇవ్వడంతో బీసీల గొంతు వినిపిస్తోందని, అలాంటప్పుడు మిగతా బీసీలకు ఎందుకు అవకాశమివ్వలేదని అన్నారు.



2

## దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది
# తెలంగాణ ప్రభుత్వమే

### దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణత్యాగం చేసిందని గుర్తుచేశారు

ఆపరేషన్ సిందూర్‌కు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందని, అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మధ్యలోనే నిలిపివేశారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పాకిస్థాన్‌తో యుద్ధానికి తాము మద్దతు ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 'కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఖర్గే ప్రసంగిస్తూ, ఇప్పటివరకు 42 దేశాల్లో పర్యటించిన ప్రధానమంత్రికి మంటల్లో కాలుతున్న మణిపూర్‌ను సందర్శించడానికి సమయం లేకపోవడం విచారకరమని అన్నారు.



2

శుభోదయం
శనివారం జులై 05 2025

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన నేతల ఘన సత్కారం

## - ఎమ్మెల్సీ గోవిందరెడ్డి గారికి ప్రత్యేక సన్మానం..

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా పోరుమామిళ్లలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో, నూతనంగా నియమితులైన జిల్లా అనుబంధ విభాగాల నాయకులకు ఈరోజు ఘనంగా సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమం బూత్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈగ యద్దా రెడ్డి మరియు బద్వేలు మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి గార్ల ఆధ్వర్యంలో జరిగింది.

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గౌరవనీయులు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారిని ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నూతన పదవులు పొందిన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, గతంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అధికారంలో ఉన్న కూటమి హామీలను అమలు చేయకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

బి. లక్ష్మిరెడ్డి %-% జిల్లా మున్సిపాలిటీ విభాగం ఎగ్జిక్యూటివ్ నెంబర్



జి. పోలిరెడ్డి %-% మున్సిపాలిటీ విభాగం కార్యదర్శి

జి. ప్రతాప్ %-% మున్సిపాలిటీ విభాగం ప్రధాన కార్యదర్శి

పి. ప్రసాద్ %-% సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి

సి. ఓబులేష్ %-% బూత్ కమిటీ విభాగం ఎగ్జిక్యూటివ్ నెంబర్

కే. రవీంద్రారెడ్డి %-% విద్యార్థి విభాగం ఎగ్జిక్యూటివ్ నెంబర్

రాజేష్ యాదవ్ %-% విద్యార్థి విభాగం సెక్రటరీ

ఈ కార్యక్రమంలోజిల్లా పార్టీ కార్యదర్శి తోట నాగేశ్వరరావు, సీనియర్ నేత రామచంద్ర యాదవ్, కలసపాడు జడ్పిటిసి గురువిరెడ్డి, బి.కోడూరు మండల చైర్మన్ ఓబుల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల కన్వీనర్ సుదర్శన్, ఆర్గనైజేషనల్ సెక్రటరీ రాళ్లపల్లి నరసింహులు, వెంకట సుబ్బారెడ్డి, విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# 11వ పోలీస్ బెటాలియన్ లో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): "అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలు,11 వ పోలీస్ బెటాలియన్ భాకరాపేట నందు "అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు", ఈ కార్యక్రమానికి గౌరవ కమాండెంట్ శ్రీ కె ఆనంద రెడ్డి ముఖ్య అతిదిగా విచ్చేసి "అల్లూరి సీతారామ రాజు'' గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భముగా కమాండెంట్ గారు మాట్లాడుతూ భారత స్వాతం(త్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి. యీయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన (పాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే (బిటిషు సా(మాజ్యమనే మహా శక్తిని ధీకొన్నాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమము అసిస్టెంట్ కమాండెంట్ లు శ్రీ పి.ఎన్.డి ప్రసాద్, శ్రీ బి.వెంకట శివుడు మరియు శ్రీ కె. వెంకట రెడ్డి ఆర్.ఐ. లు ఆర్.యెస్.ఐ లు సిబ్బంది పాల్గొనడం జరిగింది

# టిడిపి రాష్ట్ర అధ్యక్షులతో కలిసిన మండల టిడిపి నాయకులు



సిద్ధవటం, మండల విలేకరి – జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి నాయకులు మంగళగిరి జాతీయ కార్యాలయం నందు శుక్రవారం ఉదయం మర్యాదపూర్వకంగా ఆయనతో కలిసిన సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నల్లగొండ రామయ్యానాయుడు, కాడే రెడ్డయ్య నాయుడు, కలవడం జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీలోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

# పార్టీని వీడినా నష్టం లేదు:

తెలంగాణ బీజేపీలో అసమ్మతి స్వరాలపై ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తీవ్రంగా స్పందించారు. పార్టీలో క్రమశిక్షణకు కట్టుబడి ఉండాల్సిందేనని, నిబంధనలు పాటించకుంటే ఎంతటి నాయకుడిపై అయినా చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ఆయన గట్టిగా హెచ్చరించారు. పార్టీ నుంచి ఎవరు వెళ్లిపోయినా నష్టపోయేది ఏమీ లేదని ఆయన తేల్చిచెప్పారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, "బీజేపీలో సిద్ధాంతం, క్రమశిక్షణ ముఖ్యం. పార్టీ కంటే ఏ ఒక్క నాయకుడూ గొప్ప కాదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి" అని స్పష్టం చేశారు. పార్టీ నియమాలను ఉల్లంఘించినందుకు ఒకప్పుడు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడైన బల్ రాజ్ మదోక్‌ను సైతం సస్పెండ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పార్టీ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన పునరుద్ఘాటించారు. ఇటీవల గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇలాంటి తరుణంలో రామచంద్ర రావు వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

**కాంగ్రెస్ పార్టీపై విమర్శలు**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సభపై కూడా ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సభ కేవలం సామాజిక న్యాయాన్ని దెబ్బతీయడానికేనని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ ఒక అక్షయపాత్రగా మారిపోయిందని రామచందర్ రావు వ్యాఖ్యానించారు.

ఎన్నికల సమయంలో గ్యారెంటీలు, హామీల పేరుతో ఆర్భాటం చేసిన కాంగ్రెస్, వాటిని అమలు చేయడంలో మాత్రం విఫలమైందని దుయ్యబట్టారు. బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం చేయడమే కాకుండా, ఎస్సీ, ఎస్టీలకు సంకెళ్లు వేసి ఇప్పుడు భీమ్ పేరుతో నాటకాలాడుతోందని ఆయన మండిపడ్డారు. గతంలో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని రామచందర్ రావు అన్నారు. 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' వంటి నినాదాలకు తూట్లు పొడిచి, న్యాయాన్ని, రాజ్యాంగ విలువలను కాంగ్రెస్ పార్టీ కాలరాస్తోందని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు.

# 50 ఏళ్లలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?

కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన సభపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ సభ పేరును 'సామాజిక అన్యాయ సమర భేరి'గా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. ఏ అర్హతతో కాంగ్రెస్ పార్టీ సమర భేరి నిర్వహిస్తోందని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీ నేతకైనా ప్రధాని పదవి ఇచ్చిందా? కనీసం ఒక్క బీసీనైనా ముఖ్యమంత్రిని చేసిందా?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు కేబినెట్‌లో ఎన్ని మంత్రి పదవులు కేటాయించారని ఆయన నిలదీశారు. పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి ఇవ్వడంతో బీసీల గొంతు వినిపిస్తోందని, అలాంటప్పుడు మిగతా బీసీలకు ఎందుకు అవకాశమివ్వలేదని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా అమలు చేయడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరత అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత పేరుతో డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఈ తరహా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రం అడిగిన దానికంటే అదనంగా యూరియా సరఫరా చేసేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని, ఈ వాస్తవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలని ఆయన కోరారు.

## స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా పేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు

✓ చిలకలూరిపేట

వంగవీటి మోహన రంగా 78వ జయంతి పురస్కరించుకొని చిలకలూరిపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో విశ్వనాధ్ థియేటర్ సెంటర్ నందు , అడ్డ రోడ్డు సెంటర్ నందు గల రంగా విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పోరాడిన అసమాన ప్రజా నాయకుడు వంగవీటి అని అన్నారు. సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపం బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి వంగవీటి మోహన రంగా అని అన్నారు. రంగా చనిపోయి మూడు దశాబ్దాలు అయినప్పటికీ రాష్ట్ర నలుమూలల రంగా విగ్రహాలు ఇప్పటికీ ఏర్పడుతున్నాయి అంటే ఈ రాష్ట్ర ప్రజల గుండెల్లో ఏ విధంగా గూడు కట్టుకొని ఉన్నాడో అర్థమవుతుందని అన్నారు. ప్రజా సమస్యల పోరాటానికై తన ప్రాణాలను అర్పించిన గొప్ప ప్రజానాయకుడు రంగా మన మధ్య లేకపోయినా వారి ఆశయాలకు అనుగుణంగా జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ బడుగు బలహీన వర్గాల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని అన్నారు. రంగా ఆశయాలను కొనసాగిస్తూ జనసేన పార్టీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు మండలనేని చరణ్ తేజ, కాపు నాయకులు ఉయ్యూరు నరసింహారావు, షేక్ సుభాని, షేక్ మునీర్ హసన్, పటాన్ ఖాదర్బాషా, లీలా కిషోర్, మేకల రామారావు, దడదాసుల శరత్, కుంచనపల్లి సాంబశివరావు, గంగయ్య, సాంబ, వెంకట్, కరిముల్లా,వెంకటస్వామి, అయ్యప్ప స్వామి, విజయ శేఖర్ వీర మహిళలు ప్రసన్న లక్ష్మి, పరమేశ్వరి, శ్రావణి, సరళ, సుష్మ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసుపత్రి నుంచే కేసీఆర్ రాజకీయ సమీక్ష..



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రిలో చేరినప్పటికీ రాష్ట్ర రాజకీయాలు, ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం తనను పరామర్శించేందుకు వచ్చిన పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులపై ఆయన ఆసుపత్రిలోనే సుదీర్ఘంగా చర్చించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఆయనను పరామర్శించేందుకు కేటీఆర్, హరీశ్ రావుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు ఆసుపత్రికి తరలివచ్చారు. ఈ సందర్భంగా వారితో ముచ్చటించిన కేసీఆర్, రాష్ట్రంలోని రైతుల ఇబ్బందులు, వ్యవసాయ రంగంలోని సంక్షోభం, సాగునీటి సమస్యలు వంటి అంశాలపై ఆరా తీశారు. ముఖ్యంగా, రైతులకు యూరియా కొరత తీవ్రంగా వేధిస్తోందని, బనకచర్ల విషయంలో ప్రభుత్వ వైఖరి సరిగ్గా లేదని పలువురు నేతలు కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలుస్తోంది. నేతలు వెల్లడించిన క్షేత్రస్థాయి వివరాలను కేసీఆర్ ఓపికగా విన్నారు. ప్రస్తుత పరిణామాలపై వారి నుంచి అభిప్రాయాలు, ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.

## దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే

మణిపూర్ మన దేశంలో భాగం కాదా అని ప్రశ్నించిన ఆయన, అక్కడి ప్రజల బాధలను విన్న తర్వాతనే విదేశీ వ్యవహారాలపై దృష్టి సారించాలని మోదీకి సూచించారు. గతంలో అమెరికా బెదిరించినా ఇందిరా గాంధీ భయపడలేదని, కానీ ట్రంప్ ఫోన్ చేయగానే పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారని ఖర్గే ఆరోపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణ త్యాగం చేశారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుంచి ఒక్కరైనా దేశం కోసం ప్రాణాలను అర్పించారా అని ఆయన ప్రశ్నించారు. ప్రధాని మోదీ, అమిత్ షా అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితోనే అధికారంలోకి వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమష్టిగా పనిచేసి బీఆర్ఎస్‌ను ఓడించారని ప్రశంసించారు. కేసీఆర్ తన పాలనలో రైతులను, మహిళలను, నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని ఖర్గే తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ. 8,200 కోట్లు జమ చేయడం, పేదలకు సన్న బియ్యం వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. దేశంలోనే తొలిసారిగా కుల గణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. గిగ్ వర్కర్ల హక్కుల కోసం చట్టం తీసుకువస్తున్నామని ఆయన వెల్లడించారు.

# బద్వేల్ 16వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం...





బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం భాగంగా బద్వేల్ మున్సిపాలిటీలోని 16 వ వార్డ్ సుమిత్రానగర్ లో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న టిడిపి యువనాయకుడు రితేష్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి 16వ వార్డు ఇంచార్జ్ లకిడి విజయ్ జనసేన నాయకులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య కొర్రపాటి సురేంద్ర లాయర్ మువ్వా నరసింహులు తెలుగు యువత అధ్యక్షులు కొంకుల రవికుమార్ మొదలైన వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తెలిపిన కొన్ని సమస్యలపై అక్కడే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

# రాష్ట్రంలో 13 పార్టీలకు ఈసీ షాక్..

తెలంగాణలో పలు రాజకీయ పార్టీలపై రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక చర్యలు చేపట్టింది. గత ఆరేళ్లుగా ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా, కేవలం రిజిస్టర్డ్ పార్టీలుగా మాత్రమే కొనసాగుతున్న 13 పార్టీలకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదో స్పష్టమైన కారణాలతో వివరణ ఇవ్వాలని ఈ నోటీసుల్లో ఆదేశించింది.

రాష్ట్రంలో ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయి ఉండి ఆరేళ్లకు పైగా ఏ ఎన్నికల బరిలోనూ నిలవని పార్టీలను జాబితా నుంచి తొలగించాలని ఈసీ నిర్ణయించింది. ఈ ప్రక్రియలో భాగంగానే 13 పార్టీలను గుర్తించి చర్యలు ప్రారంభించింది. సంబంధిత పార్టీలకు నోటీసులు అందించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు అప్పగించింది.

ఈ విషయంపై దినపత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు ఇవ్వాలని కూడా జిల్లా అధికారులను ఆదేశించింది. ఆయా పార్టీల నుంచి వివరణ స్వీకరించిన తర్వాత, వాటి గుర్తింపును రద్దు చేయాలా వద్దా అనే దానిపై స్పష్టమైన సిఫార్సులతో కూడిన నివేదికను ఈ నెల 10వ తేదీలోగా సమర్పించాలని స్పష్టం చేసింది. జిల్లాల నుంచి అందిన నివేదికల ఆధారంగా తుది నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపుతామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.

**నోటీసులు అందుకున్న పార్టీల వివరాలు**

1. తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ (హన్మకొండ)
2. ఇండియన్ మైనారిటీస్ పొలిటికల్ పార్టీ (హైదరాబాద్)
3. జాగో పార్టీ (హైదరాబాద్)
4. నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (హైదరాబాద్)
5. తెలంగాణ లోక్ సత్తా పార్టీ (హైదరాబాద్)
6. తెలంగాణ మైనారిటీస్ ఓబీసీ రాజ్యం (హైదరాబాద్)
7. యువ పార్టీ (హైదరాబాద్)
8. బహుజన్ సమాజ్ పార్టీ (అంబేద్కర్-పూలే) (మేడ్చల్ మల్కాజిగిరి)
9. తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ (మేడ్చల్ మల్కాజిగిరి)
10. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ (రంగారెడ్డి)
11. జాతీయ మహిళా పార్టీ (రంగారెడ్డి)
12. యువ తెలంగాణ పార్టీ (రంగారెడ్డి)
13. తెలంగాణ ప్రజా సమితి (కిషోర్, రావు, కిషన్) (వరంగల్)

# కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మితే నట్టేట ముంచారు

## రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్

రామగుండం మండలం, రిపోర్టర్ - తిరుపతి,(శుభోదయం న్యూస్): గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కింది కాంగ్రెస్ పార్టీ అమలుకాని అబద్ధపు మోసపు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలను అగం చేసిందని కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడగాలి అని రామగుండం మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అన్నారు. శుక్రవారం అంతర్గాం మండలం పోట్యాల గ్రామంలో తెలంగాణ కు కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు 420 హామీలను ఇచ్చిందని వృద్ధులకు ఫించన్ లు 4000 కు పెంపు, ప్రతి మహిళాకు నెలకు 2500 రూపాయలు విద్యార్థులకు స్కూటీలు 2 లక్షల రైతు రుణమాఫీ రైతు బంధు తదతర హామీలు ఇప్పటివరకు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. 10 ఎళ్ల కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించడం జరిగిందన్నారు. కెసిఆర్ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచారని రైతు బంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీళ్ళు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు పెన్షన్లు సకాలంలో అందజేయడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కెసిఆర్ పాలనలో రైతు రాజులుగా బతికరన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎంతో ప్రతిష్టాత్మకంగా గొప్పగా నిర్మాణం చేసి తెలంగాణ రైతాంగ కన్నీళ్లు తుడిచినా రైతు బంధవులు కెసిఆర్ అన్నారు. ప్రతి ఎకరానికి సాగునీరు అందించి తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశామలం చేసి అన్నపూర్ణగా మార్చింది కెసిఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రైతుభరోసాతో ప్రజలను మాయ చేస్తున్నదన్నారు. వచ్చే స్థానిక సమరంలో ప్రజలు కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్పేందుకు వేచి చూస్తున్నారని, రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల




సమరంలో ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు గులాబీ సైనికులు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టి వస్తే ఆరు గ్యారెంటీల నిలదియలన్నారు. ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో కౌశిక హరి మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ,గోపు అయులయ్య యాదవ్ బొండ్ల అశోక్ సందేల మల్లయ్య బండారి ప్రవీన్, బొడ్డుపల్లి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి, కందుల మల్లయ్య, బొండ్ల అశోక్ గాలంకే ప్రసాద్, నిమ్మరాజుల రవి మద్దికుంట శంకర్, బొగిరి శ్రీకాంత్ ఇరుగురాళ్ల శ్రావన్ రామారాజు, తదితరులు పాల్గొన్నారు

# కోటంచ ఆలయంలో వనమోత్సవం

## -మొక్కలు నాటిన ఈవో మహేష్, చైర్మన్ బిక్షపతి

రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్,(శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రంలోని కొడవటంచ గ్రామంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానము వనమోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. శుక్రవారం వనమహోత్సవం లో భాగంగా మామిడి, ఉసిరి, రావి మర్రి తులసి మొదలగు మొక్కలను పూజార్ల వేద మంత్రాల మధ్యన ఆలయ ఆవరణలో నాటడం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో ఉండాల్సిన ఉసిరి రావి మర్రి తులసి వంటి మొక్కలను ను గుంతలు తవ్వి మొక్కలను ఈవో మహేష్, చైర్మన్ ముల్కనూరు బిక్షపతి ఆలయ సిబ్బందితో కలిసి నాటి నీటిని పోశారు. ప్రతి ఒక్క భారీ వృక్షాలు అయ్యేలా శ్రద్ధతో కాపాడుకుంటామని అందుకు తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమములో ఆలయ కార్యనిర్వాహణాధికారి యస్. మహేష్, ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, ఆలయ అర్చకులు, ధర్మకర్తలు యం. ఓంకార్, యం. శ్రీధర్ ఆలయ గోరంట్ల శ్రావణ్,కొమురాజు రవి,సుధాకర్, నాగుల సుదర్శన్ ఆలయ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు ఆలయంలో స్వామివారి కళ్యాణం..**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రతి ఏటా మాదిరి గానే లోక కళ్యాణార్థం స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్ర కళ్యాణం నేడు (శనివారం) ఉదయం 9 గంటల నుంచి శ్రీ సుదర్శన హెూమం, 10 గంటల నుంచి 11 గంటల వరకు శ్రీ స్వామివారి అభిషేకం, 11 గంటల నుంచి 12 గంటలకు



స్వామివారి కల్యాణం నిర్వహించడం జరుగుతుందని ఈవో మహేష్ తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ అనంతరం ఆరగింపు తో ఉత్సవాలు ముగుస్తాయని, ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఈవో మహేష్ కోరారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు

తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), జూలై 4: సాయుధపోరాటం ద్వారానే దేశానికి స్వాతంత్రం సిద్దిస్తుందని నమ్మి బ్రిటిష్ సామ్రాజ్యాన్నే గడగడలాడించి దేశం కోసం ప్రాణాలను అర్పించిన ధీరుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయినపల్లి వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోయినపల్లి ప్లే గ్రౌండ్ వద్ద అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జంపన ప్రతాప్ అల్లూరి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో బ్రిటిష్ వారి దురాగతాలు అత్యాచారాలు ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి సాయుధాపోరాటం చేసి బ్రిటిష్ వారిని ఎదుర్కొని దేశ స్వాతంత్రం కోసం 27 యేండ్ల వయస్సులోనే ప్రాణాలు అర్పించాడని అన్నారు. నేటి యువత అల్లూరి ఆశయాలను కొనసాగిస్తూ దేశ భక్తిని పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్. బిస్కేట్స్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షుడు మద్ది భాస్కర్ రెడ్డి, శశిరాజ్ యాదవ్. మల్లెశు యాదవ్. దాదా రావు, గడ్డం సామ్యూల్,కృష్ణ, మహావీర్ చంద, ముత్యాలు. వరప్రసాద్. బండి శ్రీను, యాదగిరి, సాయిబాబాయదవ్,నర్సింగ్, రాజు, సురేష్,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి

శుభోదయం ప్రతినిధి/శంకర్ పల్లి: శంకర్పల్లి పట్టణ కేంద్రంలో దొడ్డ దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సందర్భంగా కురుమ కులస్తులందరూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం విగ్రహ స్థాపన కోసం శంకర్పల్లి మున్సిపల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహ స్థలం కోసం శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమ కులస్తులందరూ ఐక్యమత్యంతో ఉండాలని అన్నారు అలాగే ఈరోజు శంకర్పల్లి మండలంలోని వివిధ గ్రామాలలో దొడ్డి కొమరయ్య 79వ వాడితే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మున్సిపల్ మండలంలోని వివిధ గ్రామాల కురుమ సంఘం నాయకులు కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో.....

## మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ కొణిజేటి రోశయ్య జన్మదిన వేడుకలు

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్):
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , తమిళ నాడు , కర్ణాటక రాష్ట్రాల మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి పురస్కరించుకొని శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డి ఇ షాభాజ్ . సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి, ఆర్ ఓ ఆంజనేయులు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఆర్ ఐ శంకర్ రావు , హెల్త్ అసిస్టెంట్ సంపత్ , నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో కలిసి ఎల్బీస్టేడియం సభకు బయలుదేరిన సీనియర్ నాయకులు రంగా రవీందర్ గుప్తా



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మటి శివకుమార్ (శుభోదయం న్యూస్), జూలై 4: జై బాపు, జై భీం, జై సంవిధాన కార్యక్రమంలో భాగంగా ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో జరుగుచున్న కార్యక్రమానికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రంగా రవీందర్ గుప్తా, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తో కలిసి సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా గుప్తా మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# గౌరారంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

## -పేదింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

## -భూంరెడ్డి హనుమంత రెడ్డి

వర్గల్, మండల రిపోర్టర్ - విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) జులై 4: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలో భాగంగా వర్గల్ మండలం గౌరారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూంరెడ్డి హనుమంత రెడ్డి మాట్లాడుతూ పేదింటికల నెరవేర్చడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు తొమ్మిది రోజుల్లో 70 లక్షల 11వేల 984 మంది రైతులకు రైతుబంధు 9000 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. 18 నెలల్లో వ్యవసాయానికి ఒక లక్ష ఐదువేల రెండువందల అరవై ఆరు కోట్లు ఖర్చుచేసిన ఏకైక ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు దేశంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదటగా ప్రవేశపెట్టిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు. బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూముకుంట విష్ణువర్ధన్ రెడ్డి, జయాల వేణుగోపాల్, తాళ్ల భాను గౌడ్, గుండు నరసింహులు, పూదరి శ్రీనివాస్ గౌడ్, పూదరి యాదగిరి గౌడ్, బోరక రవి నాయకులు మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.




# తబితా ఆశ్రమ పిల్లలకు నిరంతరం అండగా ఉంటాం

## -మహాలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా 50వేల రూపాయలు చెక్ అందజేసిన పూలవేణి క్రాంతి కుమార్






రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్):
పెద్దపల్లి జిల్లా రామగుండంలో ని తబితా ఆశ్రమంలో శుక్రవారం రోజున పూలవేణి క్రాంతికుమార్ అనిత దంపతుల కుమార్తె మహాలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా పిల్లల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ చిన్నారులకు నూతన బట్టలు మరియు భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే తబితా ఆశ్రమం అభివృద్ధి కోసం రూపాయలు 50,000/- (యాభై వేల చెక్) నీ ఆశ్రమ నిర్వాహకులు భూక్యా వీరేందందర్ నాయక్ విమల దంపతులకు అందించిన్నారు. తబితా ఆశ్రమానికి మా వంతుగా నిరంతరం సహాయ సహకారాలు ఉంటాయని క్రాంతి కుమార్ తేలిపారు. మొదటి నుండి ఆశ్రమ అభివృద్ధి కి సహాయం చేస్తున్న క్రాంతి కుమార్ అన్న దంపతులకు ఆశ్రమ నిర్వాహకులు ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వారి బంధువులు, మిత్రులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు..




రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) :
హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో నిర్వహించే ఏఐసీసీ మల్లికార్జున ఖర్గే గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుల ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభలో పాల్గొనేందుకు ఉమ్మడి రేగొండపల్లి మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపుమేరకు రేగొండ, గోరికొత్తపల్లి మండలాలలోని మాజీ తాజా ప్రజా ప్రతినిధులు, వివిధ పదవిలో ఉన్న నాయకులతో పాటు గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు సమ్మేళన కార్యక్రమానికి తరలిరారు. ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలోని పెట్రోల్ పంపు దగ్గర బస్సులు ఏర్పాటు చేసి కార్యకర్తలు నాయకులు తరలించారు. గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కృష్ణయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, రాష్ట్ర నాయకులు నాయినేని సంపత్ రావు పుల్లూరి బాబురావు పున్నం రవి మైసా బిక్షపతి పట్టెం శంకర్ టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్ కోలేపాక సాంబయ్య, మాజీ తాజా గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్, పెరమండ్ల తిరుపతి గౌడ్, కానుగుల తిరుపతి, వైనాల కుమారస్వామి కాశిట్టి రాజయ్య సూదనబోయిన ఓం ప్రకాష్ పుట్ట రవి అల్లే దేవేందర్, గూట్ల తిరుపతి సందెల మధుకర్ నాస్ట్ర రవీందర్ జువ్వాజి వీరస్వామి రొడ్డ భద్రయ్య తదితర గ్రామాల నాయకులు హైదరాబాదు బరంగ సభకు తరలి వెళ్లారు.



# జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలి

## -సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల

గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఈరోజు అర్జీ 1 లోని కాంట్రాక్టు కార్మికుల అడ్డాలపై కరపత్రాలు విడుదల చేస్తూ జూలై 9 న జరుగబోయే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి కార్మికులకు పిలుపునిచ్చారు.దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు కార్మికుల హక్కులను తన స్వప్రయోజనాలకు వాడుకోవడానికి తన మిత్రులకు తాకట్టు పెడుతున్నారన్నారు. 8గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచడానికి మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఇదే జరిగితే రాబోవు కాలంలో కార్మికులు పెట్టుబడిదారులకు, కార్పొరేట్ వ్యక్తులకు కట్టు బానిసలుగా మారాల్సి వస్తుందని అన్నారు. కనీస వేతనాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరికి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఇప్పటి వరకు అనుభవిస్తున్న 29 కార్మిక చట్టాలు మార్చి 4 లేబర్ కోడ్లు అమల్లోకి తీసుకు రావడానికి మోడీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం కలిసి



కట్టుగా వ్యతిరేకించాలని కోరారు.అందుకే జూలై 9 కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజేందర్, మదు,గౌరీ,శంకర్,చారి,కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులు ఇంకా ఎంతమంది నేలకొరగాలి

## సంగిశెట్టి క్రిస్టఫర్ టి యు జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి జైలు జీవితాలను గడిపి కోర్టుల కేసులపాలై నష్టపోయిన ఉద్యమకారులు ఇంకా ఎంతమంది నేలకుఓరగాలి అని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికీ అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది ఆర్థికంగా నష్టపోయి చితికిపోయారని వారు కూడా ఉంటారో ఉడుతారో తెలియని పరిస్థితిని ఉందని ఆయన అన్నారు.ఏదో ఒకచోట ప్రతిరోజు ఉద్యమకారులు చనిపోతూనే ఉన్నారని ఇంకా ఎప్పుడు ఉద్యమకారుల గురించి పట్టించుకుంటారో తెలియడంలేదని ఆయనఅన్నారు.నకిరేకల్ నియోజకవర్గం నోముల గ్రామానికి చెందిన మాదాసు నాగరాజు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసులపాలై నల్లగొండ జిల్లా జైలులో 26 రోజులు జైలు జీవితం గడిపి ఆర్థికంగా నష్టపోయి చితికిపోయి నిన్నగాక మొన్న చనిపోయారని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజా పాలనలో పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే జీవో



జారీ చేయాలని ఉద్యమకారులను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు

# ఘనంగా వంగవీటి మోహన్ రంగ గారి జన్మదిన వేడుకలు నిర్వహించిన ఆకుపాటి

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణంలో కందుకూర్ రోడ్డు రామ్మూర్తి షాపు వద్ద కీ శే .శ్రీ వంగవీటి మోహన్ రంగా గారి 78 వ జయంతి సందర్భంగా రంగా గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ , ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ ఆవుల నారాయణ, ఇండ్ల నరసింహారావు, పత్తి వెంకటేశ్వర్లు, తొత్తు కొండయ్య, గంధం వీరనారాయణ, ఆకుపాటి లక్ష్మణ్, సాయి, సుంకే వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు



# ఉద్యమ నేత వెంకటేశం గౌడ్ జన్మదినం సందర్భంగా వనదుర్గ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు

## -మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వన దుర్గ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు

జిన్నారం : (శుభోదయం న్యూస్)
జిన్నారం ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ఉద్యమకారుడు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ జన్మదిన సందర్భంగా వన దుర్గ మాత ఆలయంలో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ అమ్మవారి కృపా కటాక్షం ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన అన్నారు. తర్వాత పార్టీ శ్రేణులు ఉద్యమ నేతకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఎల్లప్పుడూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని వ్యక్తి ప్రజా నాయకుడు వెంకటేష్ గౌడ్ కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, నీలం మోహన్, బ్రహ్మేందరు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, దుబ్బాక మహేష్ యాదవ్, నిఖిల్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, నర్సింగ్ రావు, మధు, బొమ్మల కుంట సూరి, అనిల్, అంజిరెడ్డి, బాల్ రాజ్, యాదయ్య, మల్లేష్,నాగమణి, తదితరులు పాల్గొన్నారు





# నాటు సారా స్థావరాలపై ఉక్కుపాదం

జంగారెడ్డిగూడెం, డివిజన్ ఇంచార్జ్ - నాగరాజు, జులై 4 (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లాచింతలపూడి సీఐ క్రాంతి కుమార్, ఎస్.ఐ సతీష్ కుమార్ సిబ్బందితో కలిసి చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామంలో నాటు సారా తయారీ మరియు అక్రమ విక్రయాలపై శుక్రవారం కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తెల్లవారుజామున భారీ స్థాయిలో కార్డన్ సెర్చ్ ను సుమారు 460 ఇళ్లలలో పోలీసు అధికారులు తనిఖీల నిర్వహించారు. ఎటువంటి సమాచారం ఉన్న డయల్ 112 కి, సిఐ నెంబర్ 9440796675 కి సమాచారం ఇవ్వాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణ అసాంఘీక శక్తుల నిర్మూలన అసాంఘీక కార్యకలాపాలకు అవకాశం లేదు. అక్రమ చట్టాలను అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటాం అని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ ఆవులయ్య, చింతలపూడి ఎక్సైజ్ సీఐ అశోక్, ఎక్సైజ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ...

అనంతగిరి, జూలై 04 శుభోదయం న్యూస్:
అనంతగిరి మండలం పాలవరం ప్రాథమిక పాఠశాలలో కోదాడ గ్రామస్తుడైన కందిమల్ల సునీల్ సంధ్య , వారి తాత అమ్మమ్మ లు అయిన దారం నీలకంఠం నాగలక్ష్మి జ్ఞాపకార్థంగా పిల్లలకు స్కూల్ బ్యాగులు శుక్రవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాస్ , త్రిపురారం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బందర్ లక్ష్మి నరసయ్య , పాలారం ప్రధానోపాధ్యాయులు సీతామాలక్ష్మి ఉపాధ్యాయులు కనక తార , గోపి , మీరావలి , మస్తాన్ , మొక్కదనమ్మ , వెంకన్న , పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి

## టిపియుఎస్ జిల్లా అధ్యక్షులు పర్వతం సంధ్యా రాణి



కోదాడ జూలై 4, శుభోదయం న్యూస్ : మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమతి పర్వతం సంధ్యారాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విద్యా సంవత్సరం తపస్ సభ్యత్వ అభియాన్ లో భాగంగా మునగాల నడిగూడెం మండలాల్లో జెడ్ పి హెచ్ ఎస్ ,మోడల్ స్కూల్స్ , కేజీవీబీ, సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ లో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని అంతేకాకుండా వారి సమ్మె కాలపు వేతనాన్ని కూడా చెల్లించాలని,వారికి మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని ,ఉద్యోగ ఉపాధ్యాయులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న డి ఎ మరియు పి ఆర్ సి లను కూడా వర్తింపజేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సభ్యత్వ అభియాన్ లో జిల్లా ఉపాధ్యక్షులు సుందరి శ్రీనివాస్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సంఘం టి ఏ పి యు ఎస్ రాష్ట్ర కన్వీనర్ జమలాపురం రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు



# మండల కేంద్రంలో జరిగే బైక్ ర్యాలీ జయప్రదం చేయండి- సిఐటియు

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై జులై 9 జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో జులై 6 ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో జరిగే బైక్ ర్యాలీలో కార్మికులు పె ద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో హమాలి కార్మిక సంగం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టం రద్దు చేసింది వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు నుతీసుకవచ్చింది.1991 తర్వాత దేశంలో అమలు జరిపిన నూతన ఆర్థిక విధానాలు ప్రవేశపెట్ట పడ్డాయి.2014 తర్వాత కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను వేగవంతం అమలు చేస్తున్నది.పెట్టుబడిదారులు,కాంట్రాక్టర్లు వాళ్ల ప్రయోజనాల కోసం, లాభాల కోసం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేసేందుకు ఈ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చింది.దీనికి వ్యతిరేకంగా జులై 9 జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హమాలి కార్మిక సంఘం మండల అధ్యక్షులు జన్నిజంగయ్య,మల్లేశంకిష్టయ్య,ఐలయ్య, శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో ఎఐసిసి అధ్యక్షులు కర్గే బహిరంగ సభలో పాల్గొన్న సోదా





పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్):
ఈరోజు హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే విచ్చేసిన సందర్భంగా బహిరంగ సభ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ నల్లెల్ల అనిల్ కుమార్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, పావుశెట్టి వెంకటేశ్వర్లు, మెరుగు శ్రీశైలం,చందుపట్ల రాఘవరెడ్డి, బొచ్చు జెమిని, బొచ్చు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య అమరత్వం.మరువలేనిది

## -రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మెదరమెట్ల

కోదాడ, జులై.04 (శుభోదయం న్యూస్): నిజం నిరంకుశ పాలన భూస్వాముల అణచివేత అరాచకాలు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రైతు కూలీలను ఏకం చేసిన పోరాటయోధుడు కామ్రేడ్ దొడ్డ కొమరయ్య అని వారి స్ఫూర్తి నందు కొని యువత ముందుకు రావాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు స్థానిక కోదాడ పట్టణం లో రైతు సంఘం ఆధ్వర్యంలో 79 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడుగా చరిత్రలో నిలిచిన వ్యక్తి దొడ్డి కొమరయ్య , వారిత్యాగం దోపిడీ అనుచవేతలపై నిస్వార్థంగా ధైర్యంగా పోరాడేందుకు స్ఫూర్తినిచ్చిందని వారన్నారు. జనగాం జిల్లా కడివెండి గ్రామంలో విష్ణువురు రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మ సంతానంలో జన్మించి నాటినుండి తను చనిపోయేంతవరకు భూమికోసం భుక్తి కోసం సామాజిక సమానత్వం కోసం వ్యక్తి చాకిరి నిర్మూలన కోసం పని చేశారని వారు అన్నారు. ఆయన త్యాగం సమానత్వం కోసం పోరాడే ప్రతి వ్యక్తికి బలాన్ని ఇస్తుందని వారి అమరత్వాన్నినందుకొని నేటి యువత ఆదర్శం తీసుకొని ముందుకు పోవాలని వారన్నారు. యొక్క కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సైదా సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు దాసరి శ్రీనివాస్ జై శ్రీనివాస్ నాగేశ్వరరావు మన్యం లింగయ్య గడ్డమీద శ్రీను వీరయ్య సైదులు రామారావు తదితరులు పాల్గొన్నారు




# ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీపై గ్రామసభ

అనంతగిరి.జూలై 04 శుభోదయం న్యూస్:
అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలోఈ రోజున 2024 మరియు 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై మరియు కూలీల వేతనాల చెల్లింపులు పనుల నాణ్యత పనివద్ద సౌకర్యాలు పలుఅంశాలపై సామాజిక తనిఖీ 30-6-2025 నుండి 4-7-2025 వరకు తనిఖీ బృందం వారు చేసిన ఆడిట్ పై గ్రామసభనిర్వహించినారు ఇట్టి సభకు గ్రామ పంచాయితీ కార్యదర్శి కవిత అధ్యక్షత వహించారు రేచల్ ఇట్టి తనిఖీలో గుర్తించిన అంశాలను చదివి వినిపించారు సంభందిత అధికారులు వివరణ ఇవ్వడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో శ్రీనివాసరావు టిఏ శ్రీలక్ష్మి పంచాయితీ కార్యదర్శులు మౌలానా అక్షయ్ తేజ ఫీల్డ్ అసిస్టెంట్ నందిగామ శ్రీనివాస్ మరియు మేట్లు కొల్లు సుబ్బారావు దాసరి రమాదేవి మరియు కూలీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బుద్ధం గ్రామంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా ఉప్పాల మురళి గౌడ్

(శుభోదయం న్యూస్) : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీనియర్ బీసీ నేత చిరంజీవులు నరసింహారావు ఫలాలమ్మ తల్లి గుడి పూజారి కృష్ణమూర్తి కొండలు కార్యక్రమంలో పాల్గొన్నారు,



## హొటల్ యజమానులు కస్టమర్లకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### -మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్.



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై-0 4
మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో రాగినెడు మరియు రాఘవపూర్ పీహెచ్ డాక్టర్ల సహకారంతో పెద్దపల్లి పట్టణ హొటల్,బార్%ఢ%రెస్టారెంట్లు,కూరగాయల మార్కెట్,చికెన్ మరియు మటన్ వ్యాపారస్తులతో సీజనల్ వ్యాధుల పట్ల వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో ఇటీవల కాలంలో నాణ్యమైన భోజనం అందించడం లేదని. పలు హొటల్లపై అనేక ఫిర్యాదులు రావడం జరిగిందని అలాంటి హొటలను తనిఖీ చేసి జరిమానాలు విధించడం జరిగిందని.వర్షాకాలం దృష్ట్యా ప్రతి హొటల్ బార్ అండ్ రెస్టారెంట్,టిఫిన్ సెంటర్ మరియు ఫాస్ట్ ఫుడ్ యజమానులు మీ యొక్క కిచెన్ మరియు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని మీ వద్దకు వచ్చే కస్టమర్లకు తాజాగా ఉన్నటువంటి నాణ్యమైన భోజనం అందించాలని కుల్లిపోయిన లేదా నిల్వవుంచిన ఆహార పదార్థాలు విక్రయించినట్లయితే జరిమానాలు విధిస్తు మరల ఫిర్యాదులు వచ్చినట్లయితే అట్టి హొటల్లను సీజ్ చెయ్యడం జరుగుతుంది అని అన్నారు. అలాగే పట్టణ వ్యాపారస్తులు ప్రతి ఒక్కరూ మీ దుకాణంలో వెలువడే చెత్తను భద్రపరిచి రోజు రాత్రి మీ వద్దకు వచ్చే మా మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని.అలా కాకుండా రోడ్లపై చెత్తను పడవేసినట్లయితే జరిమానాలు విధించబడతాయని అన్నారు. అలాగే ప్రతి దుకాణ యజమాని ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని పాత లైసెన్స్ కలిగి ఉన్నవారు రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మనోహర్,డిప్యూటీ డి ఎం %ఢ%హెచ్ ఓ డా, శ్రీరాములు,రాగినెడు మెడికల్ ఆఫీసర్ డా, శ్రావణ్,డా,,స్వాతి అర్బన్ పీహెచ్.మెడికల్ ఆఫీసర్,ఏ న్ ఎం.లు,మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ వ్యాపారస్థులు పాల్గొన్నారు.



## బోగోలులో"సుపరిపాలనకు తొలిఅడుగు" కార్యక్రమం ప్రారంభం

(శుభోదయంన్యూస్)బిట్రగుంట:
కావలిశాసనసభ్యుడుదగుమాటి వెంకటకృష్ణారెడ్డిఆదేశాలమేరకు బోగోలుమండలంలోని విశ్వనాథరావుపేటలో "సుపరిపాలనకుతొలిఅడుగు" కార్యక్రమంశుక్రవారం ప్రారంభమైంది.కూటమిప్రభుత్వం ఏర్పాటుఅయినతరువాతతొలి ఏడాదిలోనేసూపర్సిక్స్ పథకాలఅమలులోభాగంగాతమ పార్టీఅధినేతచంద్రబాబు నాయుడుసారధ్యంలో తెలుగుదేశంపార్టీప్రభుత్వంఅనేకపధకాలుఅమలుచేయడం జరిగిందని,ముఖ్యంగాకావలి నియోజకవర్గంలోశాసనసభ్యులు దగుమాటివెంకటకృష్ణారెడ్డి అభివృద్ధిసంక్షేమకార్యక్రమాలలో దూసుకుపోతున్నాడని,రాబోవు కాలంలోప్రజలభాగస్వామ్యంతో మరిన్నికార్యక్రమాలుచేపడతారని తెలుగుదేశంనాయకులుతెలిపారు. పైకార్యక్రమంలోమండల తెలుగుదేశంపార్టీఅధ్యక్షుడు మాలెపాటినాగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శిసుధీర్,కోడూరు వెంకటేశ్వర్లరెడ్డిపార్టీనాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## దావూది బో హారా ఆషరా ముబారక్ సమ్మేళనాలు



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), జూలై 4: న్యాయం, సత్యం మరియు సమానత్వం యొక్క సార్వత్రిక విలువల పట్ల వారి ధైర్యసహస్యాలను స్మరించు కోవడానికి సయజ్ఞ ముపధల్ సైఫుద్దీన్ మార్గదర్శకత్వం అంకితం చేస్తుందని దావూద్ బొహరా నాయకులు అన్నారు. శుక్రవారం ఆషారా ముబారక్ సమ్మేళనాలు సికింద్రాబాద్ హైదరాబాదులోని పలు ప్రదేశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జరగనున్న మొహరం వేడుకల్లో భాగంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు . ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు కమ్యూనిటీ సభ్యులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ భోజనం ఏర్పాట్లను పర్యవేక్షించడానికి రవాణా సౌకర్యం అందించడానికి కమ్యూనిటీ, వైద్య నిపుణుల ద్వారా ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్నమని పేర్కొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

### -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు : (శుభోదయం న్యూస్)
మత సామరస్యానికి, త్యాగనిరతికి మొహర్రం పర్వదినం ప్రతీకగా నిలుస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మొహర్రం సందర్భంగా ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా శుక్రవారం సాయంత్రం షర్బత్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో హిందూ ముస్లిం సోదరులు కలిసి నిర్వహించుకునే పండుగ మొహర్రం పండుగ అని అన్నారు. ధర్మ పరిరక్షణ, శాంతియుత సమాజ స్థాపన కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన ప్రాణత్యాగం నుంచి నేటి సమాజం తెలుసుకోవాల్సింది ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అఫ్జల్, వెంకటేష్, షకీల్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను మరియు అటవీ భూములను పరిరక్షించాల్సిందిగా జిన్నారం తాసిల్దార్‌కు ఫిర్యాదు చేసిన కొడుకు కంచి గ్రామస్తులు

జిన్నారం : (శుభోదయం న్యూస్)
జిన్నారం మండలం కొడకంచి శివారులో అసైన్ మరియు అటవీ భూముల అన్యాక్రాంతం పై తగు చర్యలు తీసుకొని ఆ యొక్క అటవీ భూములను పరిరక్షించాల్సిందిగా జిన్నారం తహసిల్దార్ దేవదాసుకి కొడకంచి గ్రామస్తులు ఫిర్యాదు చేయడం జరిగింది. సోమవారం కొడకంచి గ్రామస్తులు మరియు స్థానికులు కొడకంచి శివారులోని 283, 284 ,285 వరకు ఉన్న సర్వే నంబర్లు భూములలో అక్రమంగా %+ జీ% మురళి, వినీత, మనోజ్ కుమార్ అనే ఈ వ్యక్తులు వాళ్లకున్న 17 ఎకరాలకు మించి దాదాపుగా 50 ఎకరాల అటవీ భూములను కబ్జా చేసి ఫెన్సింగ్ వేసి భూములను ఆక్రమించడం జరిగిందని తాసిల్దార్ కి ఫిర్యాదు చేశారు. అనంతరం కొడకంచి గ్రామస్తులు పాత్రికేయుల సమావేశం నిర్వహించి తాసిల్దార్ వెంటనే స్పందించి వాటిపై సమగ్ర సర్వే నిర్వహించి అటవీ భూములను రక్షించాలని లేనియెడల ఈ యొక్క విషయంపై కలెక్టర్ ని కలిసి ఫిర్యాదు చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని పాత్రికేయుల సమావేశంలో గ్రామస్తులు తెలియజేయడం జరిగింది.



## లింగసముద్రంలో ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బర్తడే సెలబ్రేషన్స్

లింగసముద్రం కె సురేష్ (శుభోదయం న్యూస్ ):
లింగసముద్రం కోటతాత సమాధిసెంటర్ లో ఘనంగా కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బర్తడే సెలబ్రేషన్స్ తెలుగుదేశం నాయకులు మరియు కార్యకర్తలు కలిసి కేక్ కటచేసారు. ఈ కార్యక్రమం లో టిడిపి మండల అధ్యక్షులు పూరీమిట్ల గురునాదం, జంపాల శివ, అడపా రంగయ్య, గాలంకి ప్రసాద్, కిల్లారి రవణయ్య, బింకం శేసయ్య టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా అంచురి వెంకట రెడ్డి మేనల్లుడి శ్రీను జన్మదిన వేడుకలు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):
పామూరు పట్టణ టిడిపి నాయకుడు అంచురి వెంకటరెడ్డి మేనల్లుడు శ్రీను జన్మదిన వేడుకలు స్థానిక నెల్లూరు రోడ్ లోని చిల్డ్రన్స్ హోమ్ నందు కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించి చిల్డ్రన్స్ హోమ్ లో పిల్లలకు పుస్తకాలు పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలు వెంకటరెడ్డి, అనంతల మస్తాన్, కొండూరు పుల్లయ్య, ఆత్మకూరు నాగరాజు, ఎద్దుల శివ, షేక్ పాల్గొన్నారుచిన్న హజరత్, రాగిపాటి వెంకటేష్, మరియు అంచూరి వెంకట రెడ్డి కుటుంబ సభ్యులు.



## కాపు సారాతో పట్టుబడ్డ మహిళ-మరొక వ్యక్తి పరారీ

(శుభోదయంన్యూస్), బిట్రగుంట:
బోగోలు మేజరు పంచాయితీ చెంచులక్ష్మిపురంలో శుక్రవారం అక్రమకాపుసారకలిగిఉన్న పోలిశెట్టిలక్ష్మీప్రసన్నను అదుపులోనికితీసుకోగావల్లాగి యోహానుఅనేవ్యక్తిపరారైనట్లు కావలిఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాసులుతెలిపాడు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ జిల్లాఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులఆదేశాలమేరకు తానుతనసిబ్బంది,నెల్లూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనితతనసిబ్బందితో కలిసితనకురాబడిననమ్మకమైన సమాచారంమేరకుబోగోలుమేజరు పంచాయతీచెంచులక్ష్మిపురంలో సంయుక్తంగాదాడులు నిర్వహించగా15లీటర్లఅక్రమ కాపుసారాకలిగిఉన్నవల్లాగి యోహాను,పోలిశెట్టిలక్ష్మీప్రసన్న లనుఅదుపులోనికి తీసుకున్నామన్నారు.అయితే వల్లాగియోహానుపరారయ్యాడని లక్ష్మీప్రసన్నపైకావలిఎక్సైజ్ పోలీస్ స్టేషన్లోకేసునమోదుచేసికోర్టులో హాజరుపరిచామన్నారు.అయితే పరారైనయోహానుపైగతంలో కూడాఎక్సైజ్ కేసులుఉన్నట్లు తెలిసింది.పైదాడులలోనెల్లూరు కావలికిసంబంధించినఎక్సైజ్ సిబ్బందితదితరులుపాల్గొన్నారు.



# మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లు

**హామీలు నెరవేర్చకపోతే ప్రభుత్వానికి గుణపాఠం**

**ఆటో యూనియన్ జేఏసీ హెచ్చరిక**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై- 04: తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆటో డ్రైవర్లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్,రాష్ట్ర చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో పెద్దపల్లి జిల్లా ఆటో యూనియన్ జేఏసీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంద రవికుమార్,గాజుల ముఖేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించడం వల్ల తమ జీవితాలు అగమ్యగోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు, నెలకు రూ. 12 వేల ఆర్థిక సహాయం,ఇళ్లు లేని వారికి ఇళ్ల నిర్మాణం వంటి అనేక వాగ్దానాలు చేశారని,ఈ హామీలను నమ్మి ఆటో డ్రైవర్లు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించారని పేర్కొన్నారు. అయితే,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా,ఒక్క హామీ కూడా నెరవేరలేదని యూనియన్ నాయకులు మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించే మహాలక్ష్మి పథకం ఆటో డ్రైవర్ల జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపిందని వారు వాపోయారు. ఈ పథకం అమలుతో తమ ఆదాయం ఎ ్ ా రి ్త గ ా తగ్గిపోయిందని,ప్రభుత్వం దీని గురించి తెలిసినా తమను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, భవిష్యత్తుపై అభద్రతాభావంతో ఇప్పటివరకు వంద మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని వారు వెల్లడించారు. రాబోయే కేబినెట్ సమావేశంలో తమ సమస్యలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూనియన్ నాయకులు కోరారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు,రూ. 12 వేల ఆర్థిక సహాయం వంటి తమ ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలైన సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పిటిసి,కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో తమ బలాన్ని ప్రదర్శిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎన్నికలకు ముందు మంచిర్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించి,తమను మోసం చేసిన వారికి వ్యతిరేకంగా రాజకీయ నిర్ణయం తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. అలాగే ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఆటో డ్రైవర్ల స ్ వ ు స ్ య ల ె ప ై స్పందించి,ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని యూనియన్ పిలుపునిచ్చింది. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేకుంట్ల సురేష్,జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల నాంపల్లి,చిలుముల కుమార్,తొగరి సుధాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుధాల సదానందం,జిల్లా కోశాధికారి లంకెల వెంకటేష్,బి పవర్ హౌస్ అడ్డ ప్రధాన కార్యదర్శి ఎస్.కె జబ్బార్,గడ్డపల్లి గ్రామ అధ్యక్షులు బండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## బదిలీపై వెళ్తున్న సెక్రెటరీ ఆంజనేయులు కు సన్మానం

తనకల్లు ,మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్)
తనకల్లు మండలం పంచాయతీ సెక్రెటరీ ఆంజనేయులు బదిలీపై నల్లచెరువు మండలానికి వెళ్ళాడు. ఈ సందర్భంగా బదిలీ అయిన సెక్రటరీకి ఈరోజు ఘనంగా సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు గా సెక్రెటరీగా ఉండి బాలసముద్రం పంచాయతీని ఎంతో అభివృద్ధి చేశాడని, ఇలాంటి మంచి మనిషి బదిలీపై వేరే మండలానికి పోవడం బాధాకరమైన విషయమని ఉద్యోగరీత్యా బదిలీలు సహజమని అన్నారు .కార్యక్రమంలో మల్లె%శీ% అశోక్, వేణు, మౌలా సార్ పాల్గొన్నారు.



# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం. -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై-0 4 శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి , కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య, కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హెూమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు.



మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి సురేష్ , ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పధకాన్ని స్వయంగా తిని నాణ్యతను పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల నియోజకవర్గంలో అబండాం తాండ సుగాలి మెట్ట వద్ద గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు సందర్శించి విద్యార్థులను ఆత్మీయంగా పలకరించి కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ వారందరితో మాట్లాడుతూ వారికి ప్రభుత్వం తరపున అందిస్తున్న తల్లికి వందనం పథకం నిధులు తమ తల్లుల ఖాతాలో జమ అయ్యాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మరియు ప్రభుత్వం అందించిన స్కూల్ బ్యాగులు పుస్తకాలు డ్రెస్సుల నాణ్యతను పరిశీలించారు. అదే విధంగా వారి చదవు ఎలా సాగుతుందని టీచర్లతో అడిగి తెలుసుకొని విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి పిల్లలందరూ చక్కగా చదువుకోవాలని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ వారికి పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా పేద గిరిజన విద్యార్థులు చదుకునే ఈ స్కూల్ నందు మధ్యాహ్న పథకం క్రింద పిల్లలకు అందించే ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. అన్నం పప్పుతో పాటు అందించాల్సిన గుడ్డు మరియు చిక్కి అందించకపోవడంతో విద్యాశాఖ అధికారులకు వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని తప్పక అందించాలని ఆదేశాలు జారిచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి , అబా%శీ%డం తాండ టిడిపి అధ్యక్షులు , నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ , టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుమావత్ స్వామి నాయక్ , ఎమ్మార్వో , ఎంపీడీవో , ప్రభుత్వ అధికారులు , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు , కొట్టాల శివ నాగిరెడ్డి , నంద్యాల మండలం కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాజ్ , ప్రేమ్ నాథ్ రెడ్డి , సర్పంచ్ నారాయణ , రాజేష్ , గోవింద నాయుడు , మండ్ల గుర్రప్ప , కట్టెల డిపో గఫార్ , రమేష్ నాయక్ , విజయ్ నాయక్ , కార్తీక్ నాయక్ , గ్రామ పెద్దలు , మహిళలు , సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.





# స్నేహితులు చూపించిన ప్రేమ చేసిన సహాయం ఎంతో గొప్పది

దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం ఎగో చర్లపల్లి గ్రామానికి చెందిన మార్కు అనేటువంటి వ్యక్తి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న 2007 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి చనిపోయిన మార్కు కుటుంబానికి స్నేహితుల సాకారంతో కొంత ఆర్థిక సహాయము కుటుంబానికి 27,100 రూపాయలు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శనం సుధీర్ బాబు (న్యాయవాది), డాక్టర్ కోడి ప్రవీణ్ కుమార్, జగన్ పాల్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మార్కు స్నేహితులైన వారికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# రైతులకు పంట బీమా పథకంపై అవగాహన కార్యక్రమం

దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లా దోర్నాల మండలంఈ రోజు అనగా తేది :04.07.2025 న దోర్నాల మండలం లోని చిన్నగుడిపాడు గ్రామం అగ్రికల్చర్ ఇన్సూరెన్సు కంపెనీ వారి ఆధ్వర్యంలో రైతులకు పునర్వ వ్యవస్తీ కరించ బడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని ప్రతి పంట సాగు చేసిన ప్రతి రైతు గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద పంట సాగు ధ్రువీకరణ పత్రం తీసుకొని, భూమి పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని కామన్ సర్వీస్ సెంటర్ నందు పత్తి పంట కు ఎకరానికి రూ :2100 చొప్పున నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమం లో ఏఐసీ కంపెనీ %ూూ% బలరాం స్వామి గారు మాట్లాడుతూ నష్ట పరిహారం అంచనా గురించి, భీమా చేయబడు అంశాలు, భీమా వర్తించు సమయం, భీమా పొందండ%ూ% గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ రాధాకృష్ణ గారు %ూూూ% హరిజన నాయక్, %ూ×జ% కంపెనీ ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు




# ఎస్ వి ఆర్ డిగ్రీ కృష్ణవేణి, జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ గురించి అవగాహనాసదస్సు.

మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్, వేల్పుల చిన్న గురవయ్య,( శుభోదయం న్యూస్)

పట్టణంలోని ఎస్వీఆర్ డిగ్రీ కాలేజి, కృష్ణవేణి జూనియర్ కళాశాలల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్పీ ఆఫీస్ నుండి వచ్చినప్రదీప్ సైబర్ క్రైమ్ ఎలా జరుగుతుంది అనేది సవివరంగా తెలియజేసి ఎప్పుడైనా సైబర్ క్రైమ్ కి బాధితులైనట్లైతే దగ్గరలోని పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని , ఆన్లైన్ మోసాల నుండి జాగ్రత్తగా ఏవిధంగా ఉండాలనే విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగాతెలియజేశారు. సైబర్ క్రైమ్ విభాగంలోఉద్యోగ అవకాశాలగురించి విద్యార్థులకు ఆసక్తి కలిగే విధంగా తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్యనమదల వెంకట్రామయ్య , డైరెక్టర్ సుబ్బారావు, ఎస్సై సంధ్యా రాణి, ఏఎస్ఐ రమేష్, మరియు సైబర్ క్రైమ్ విభాగం సిబ్బంది, కళాశాల అధ్యాపకులుపాల్గొన్నారు.




# పేకాట స్థావరంపై పోలీసులు దాడి

## ఆరుగురు అరెస్టు,రూ. 7,270 నగదు స్వాధీనం చేసుకున్నారు..

### తలుపులు ఎస్సై నరసింహుడు..



ఉమ్మడి, అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర"( శుభోదయం న్యూస్): సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం తలుపుల మండలం లోని పోలీస్ అధికారి ఎస్పీ శ్రీ వి. రత్న ఆదేశాల మేరకు, పేకాట వ్యసనాన్ని నివారించేందుకు తలుపుల మండలం ఓబిఆర్ కొత్తపల్లి గ్రామంలో పోలీసులు అకస్మాత్తుగా దాడులు నిర్వహించారు. పేకాట నిర్వహణపై గల విశ్వసనీయ సమాచారాన్ని స్వీకరించిన ఎస్ఐ శ్రీ నరసింహుడు తన సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. అక్కడ పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేయడమేగాక, వారిచే ఉపయోగించిన మొత్తం రూ. 7,270 నగదును స్వాధీనం చేసుకున్నారు. పూర్తి వివరాలను వెల్లడించిన ఎస్ఐ నరసింహుడు మాట్లాడుతూ, పేకాట స్థావరంపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా ఎదుర్కొంటామని పోలీసులు హెచ్చరించారు. పోలీసులు ప్రజల సహకారంతో అనుచిత కార్యకలాపాలను నియంత్రించేందుకు కట్టుబడి ఉన్నారు.

# యూత్ ఫర్ సోషల్ ఇంపా ఇంపాక్ట్ ప్రోగ్రామ్ గా అవగాహన కార్యక్రమం

దోర్నాల మండల పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు యువతలో నైపుణ్యాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అండ్ సావిత్రి మేడం గారు ప్రసంగించారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ ప్రభుత్వం డైరెక్టర్ ఆఫ్ కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు యూత్ ఫర్ సోషల్ ఇంపా ఇంపాక్ట్ ప్రోగ్రామ్ గా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్ సావిత్రి మేడం గారు మాట్లాడుతూ %ఖీూ×% ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటికి తగిన నూతన సూచనలను అందించ అనేది ప్రధాన అంశమని వివరించారు .ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ ,%ఖీూ×% కోఆర్డినేటర్ కె డాక్టర్ విజయబాబు గారు కంప్యూటర్ డిపార్ట్మెంట్ రాజేష్ గారు తదితర అధ్యాపక సిబ్బంది పాల్గొ నారు




# నిరుపేదల శ్రామికుడు వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలు ఘనంగా ఉప్పాల మురళి గౌడ్

(శుభోదయం న్యూస్) : బాపట్ల జిల్లా యాజలి గ్రామం నిరుపేదల ఆశాజ్యోతి బెజవాడ టైగర్ వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన ఉప్పల మురళి గౌడ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసైనికుడు చిరంజీవులు నరసింహారావు ఫలాలమ్మ తల్లి గుడి పూజారి కృష్ణమూర్తితదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,



# కుమ్మరికుంట దానియేలు ను పరామర్శించి రూ. 10,000/- ఆర్థిక సహాయం చేసిన ఇంచార్జి దద్దాల

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): వెలిగండ్ల మండలం గుమ్మళ్లకర్ర ఎస్సీ కాలనీకి చెందిన కుమ్మరికుంట దానియేలు కిడ్నీ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఈరోజు ఆయనను పరామర్శించి రూ. 10,000/- ఆర్థిక సహాయం చేసిన వైయస్ఆర్ సీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ సందర్భంగా ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి, అన్ని విధాలుగా మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్..ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి ,మండల అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, శ్యామల సాంబిరెడ్డి,ముక్కు వెంకటేశ్వర రెడ్డి,గూడూరి అనిల్ కుమార్, ముక్కు రామిరెడ్డి,మేడం ఆదినారాయణ రెడ్డి, చెన్నకృష్ణ,కొల్లిబోయిన బాల నారాయణ, తాతపూడినాని,నెహెమియా, శ్యామల ప్రసాద్, మన్నేపల్లి యేసయ్య, మితికాల వెంకట్,ఈర్ల శ్రీను, మోటు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కు 10.000 ఆర్థిక సహాయం

తనకల్లు ,మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ లో నూతనంగా నిర్మిస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి బాలసముద్రం గ్రామం కొక్కంటి క్రాస్ లో కొండ మల్లికార్జున 10000 ఆర్థిక సహాయం చేశారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, ప్రత్యేకించి రాజ్యాంగ రచనలో ఆయన పాత్ర, ఆయనకు ప్రత్యేక స్థానాన్ని ఇచ్చాయి. ఆయన ఒక న్యాయవాది, ఆర్థికవేత్త, సంఘ సంస్కర్త మరియు రాజకీయవేత్తగా ప్రసిద్ధి చెందారు. భారత రాజ్యాంగ రూపశిల్పి:డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించి, రాజ్యాంగాన్ని రూపొందించారు. అని వివరణ ఇచ్చారు



# బాలసముద్రం పంచాయతీ గ్రామ కమిటీ ఎంపిక

తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్ ): తెలుగుదేశం పార్టీ బాలసముద్ర పంచాయతీ గ్రామ కమిటీని ఎన్నుకున్న మాజీ సర్పంచ్ గోవింద్ హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున సర్పంచ్ బుగి డే చంద్ర మల్లెపూల రవి ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు

అధ్యక్షులుగా కోరే మహేష్ ఉపాధ్యక్షులుగా పులికంటి నరసింహులు ప్రధాన కార్యదర్శిగా టి శ్రీనివాసులు కోశాధికారిగా ఎం. మంజునాథను ఎన్నుకున్నారు అదేవిధంగా మిగతా సభ్యులు టి రామానుజులు ధనలక్ష్మి జుబేదా నారాయణరెడ్డి మస్తాన్ ఎస్సీ రామానుజులు ఎన్నుకున్నారు

ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించే బాధ్యత గ్రామ కమిటీ సభ్యులకు ఉంటుందని అదేవిధంగా గౌరవ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అన్న గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో ?4,000 పింఛను మహిళలకు ఉచిత గ్యాస్ ఉచిత ఇసుక విధానం మెగా డీఎస్సీ తల్లికి వందనం అన్నదాత సుఖీభవ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు సబ్సిడీ డ్రిప్పులు ఇవన్నీ కూడా ప్రజల్లేకి తీసుకుపోవాల్సిన బాధ్యత గ్రామ కమిటీ సభ్యులకు ఉంటుందని వారు వివరించారుయ వివరించాల్సిన బాధ్యత మీ పైన ఉంటుందని అదేవిధంగా దగ్గర్లో గౌరవ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అన్నగారు బాలసముద్రం పంచాయతీలో ప్రోగ్రాం ఉంటుంది ఆ కార్యక్రమాన్ని 17 గ్రామ పంచాయతీల్లో కన్న భారీగా స్వాగతం పలకాలని మిమ్మల్ని కోరుతున్నాను

ఈ కార్యక్రమంలో రజక సాధికార కమిటీ అధ్యక్షులు మీ రాశి వేమ నారాయణ బూత్ కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జి వెంకటరమణ శంకరప్ప వినోద్ నాయక్ వేణు తెలుగుదేశం నాయకులు వేణుగోపాల్ నాయుడు పూజారి కిష్టన్న కొట్టి శ్రీనివాసులు జమ్ము శివ గణేష్ నాగార్జున రెడ్డప్ప ధనలక్ష్మి మంజుల తెలుగు యువత నాయకులు సోంపాల్ కుమార్ కిషోర్ కుమార్ గౌడ్ రమణ వెంకటేష్ గణేష్ రామానుజులు మస్తాన్ నారాయణరెడ్డి గోపాల్ నడిపిన ఎస్సీబాలలేని రవి తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# దివంగత మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీ కొణిజేటి రోశయ్య 92వ జయంతి

పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శీనివాసరావు (శుభోదయం నూస్): దివంగత మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీ కొణిజేటి రోశయ్య92వ జయంతి సందర్భముగా ఐలాండ్ సెంటర్లో గల రోశయ్యగారి విగ్రహమునకు పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీనివాసరావు జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ గౌరవ అధ్యక్షులు గుండా రామారావు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త సాంబశివరావు (వనజ) మద్దాలి సుబ్బయ్య సెక్రెటరీ బండి శ్రీనివాసరావు కోశాధికారి ఆలేటి కనకయ్య ఆర్యవైశ్య ప్రముఖులు పసుమర్తి సుబ్రహ్మణ్యం జుజ్జూరు పుల్లారావు పల్చూరు ధనుంజయరావు కాకుమాను గోపి కొత్త వెంకటరమణ కొత్త మల్లికార్జున రావు వెచ్చ ఆజిత్ దివ్వెల వాసు ఆతుకూరి వివేక్ చేతిరాల రమేష్ శీను మరియు ఆర్యవైశ్య లు లు పాల్గొన్నారు



# పచ్చావ చిన్న పేరయ్యకు ఘనంగా నివాళులు అర్పించిన ఇరిగినేని,దారపనేని

పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు దివంగత కనిగిరి మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య అనుచరులు పచ్చవ చిన్న పేరయ్య భౌతిక కాయానికి ఇరిగినేని తిరుపతి నాయుడు కుమారులు రాజేంద్రప్రసాద్, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఘనంగా నివాళులర్పించారు. పీసీ పల్లి మాజీ సింగల్ విండో అధ్యక్షులు గడ్డం బాలసుబ్బయ్య,, లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ అధినేత వడ్లమూడి నాగేంద్ర, మన్నం వెంకటస్వామి, మోపాడు గ్రామ టిడిపి నాయకులు, ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మొరుబోయిన గిడ్డయ్య యాదవ్, మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చించు కొండయ్య, వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహ యాదవ్, దేవరపు శ్రీహరి, దేవరపు దాల్ మాలాద్రి, యారా సింగ్ రాయుడు, మట్లే



రాహుల్ యాదవ్, మాజీ ఎంపిటిసి సప్పిడి రామయ్య, దారపనేని వారి కుటుంబ సభ్యులు, పచ్చావా వారి కుటుంబ సభ్యులు,మహంకాళి వారి కుటుంబ సభ్యులు, మోపాడు గ్రామస్తులు, భారీ సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన లేపాక్షి తహశీల్దార్ సౌజన్య




లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్( శుభోదయం న్యూస్) అల్లూరి సీతారామరాజు గొప్ప స్వాతంత్రోద్యమ విప్లవకారుడు. భారత చరిత్రలో స్వతంత్రం కోసం పోరాడిన వీరులలో ముఖ్యులు ఇతని సిద్ధాంతం సాయుధ పోరాటం, స్వాతంత్ర్య ఉద్యమం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన గొప్ప యోధుడు. ఇతను కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతోనే బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు. అనేకమార్లు బ్రిటిష్ సామ్రాజ్యంపై దాడులు నిర్వహించారు. ఇలాంటి ఎంతో మంది స్వాతంత్ర ఉద్యమకారుల ద్వారానే మనం ఇంతటి స్వతంత్ర స్వేచ్ఛ వాయువులను తీసుకోగలుగుతున్నాం అలాంటి వాళ్ళని స్మరించడం వాళ్లకి నివాళులు అర్పించడం మన యొక్క బాధ్యత అంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు..



# ఘనంగా ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవాన్ని జరుపుకోవాలి.

తనకల్లు , మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) ఈనెల ఆరవ తేదీన జరుపుకునే ప్రపంచ గ్రామీణ అభివృద్ధి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎంపీడీవో రామా నాయక్ తెలిపారు. గ్రామీణాభివృద్ధి లక్ష్యాలను చర్చించుటకుగాను మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తనకల్ నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందు ఏపీఓ, ఏపిఎం ,డిప్యూటీ ఎంపీడీవో మరియు పంచాయతీ సెక్రటరీలు పాల్గొనడం జరిగింది.

# వంగవీటి రంగా గారికి జయంతి రోజున నివాళులర్పించిన బలిజి కుటుంబీకులు.



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ – శివారెడ్డి (శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లో ఈరోజు వంగవీటి రంగా గారి జయంతి సందర్భంగా ఆయనకు పూలమాలతో నివాళులర్పించిన బలిజ కుటుంబీకులు ఆయన గురించి గొప్పగా మాట్లాడుకొని అదేవిధంగా ఆయన చేసిన కార్యక్రమాలు గురించి మాట్లాడుకోవడం జరిగింది.. బలహీనుడి బలం, అక్రమార్కుల భయం బెజవాడ పులిబిడ్డ, పేద ప్రజల ముద్దుబిడ్డ, పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసి ప్రజా హృదయాల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న ప్రజా నాయకుడు దివంగత నేత వంగవీటి మోహన రంగా గారి, 78 వ జయంతి రంగా విగ్రహానికి పూల మాలలు వేసి జనగాం నివాళులు అర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్న బలిజ సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య ఉపాధ్యక్షులు కొర్రపాటి సురేంద్ర కార్యదర్శి కొంకుల వెంకటరమణ లకిడి విజయ్ మస్తాన్ బాబు చిన్ని సుబ్బారావు నాగార్జున డిష్ ప్రతాప్ కొంకుల రవికుమార్ వంశీ శ్రీనివాసులు సింగంశెట్టి రమణ మొదలైన వారు పాల్గొన్నారు.

# ఒంగోలు చిట్టి బాబు ఘనంగా సన్మానించిన వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు



పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): బహుజన సమాజ్ పార్టీ ఒంగోలు జిల్లా అధ్యక్షులుగా ఒంగోలు చిట్టిబాబు నియమితులైన సందర్భంగా నెల్లూరు రోడ్ లోని సోమిశెట్టి నారాయణ అపార్ట్మెంట్ నందు ఒంగోలు చిట్టిబాబును సాలబోతు ఘనంగా సత్కరించి ఆయనకి శుభాకాంక్షలు తెలియజేసిన వార్డు మెంబర్ పిడుగు శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాయునేని రాఘవ, తడికిమళ్ళ సుబ్బారావు, పత్తు మస్తాన్, ఆర్ఆర్ రఫీ, గుత్తి మహేష్, అస్లీమ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.





లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్) హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు లేపాక్షి మండల పరిధి లోని మానేపల్లి పంచాయతీ లో శుక్రవారం లేపాక్షి మండల అధ్యక్షులు వెంకటాపురం అభి ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే మానేపల్లి పంచాయతీలో 30 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, నీటి తొట్టెలు, మరియు కొండప్ప దేవస్థానానికి 16 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇక్కడ ప్రధాన సమస్యగా ఉన్నటువంటి బీ సీ కలోనీ లో డ్రైనేజీ, మానెపల్లి నుండి గౌరిగానిపల్లి మరియు కర్నాటక సరిహద్దు వరకు మరియు వెంకటాపురం ప్రధాన రహదారి నిర్మిస్తామని, గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకు రావాలని పేర్కొన్నారు. తరువాత నాయకుల ఆధ్వర్యంలో మానేపల్లిలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# సైదాపురంలో మైనింగ్ కూలీల ఆటో మళ్ళీ బోల్తా

## -ఇద్దరు కూలీల పరిస్థితి విషమం, పలువురికి గాయాలు

నెల్లూరు, జిల్లా ప్రతినిధి – శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): గత నెల 26 వ తేదీన కూడా ఆటో బోల్తా..పలువురికి తీవ్ర గాయాలు నిద్రావస్తలో పోలీసు, ఆర్టీఓ అధికార యంత్రాంగం..తీవ్రంగా నష్ట పోతున్న క్షతగాత్రులురోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వాహనం కు అన్ని పత్రాలు సరిగా ఉండి నిబంధనలుకు లోబడి ప్రయాణికులు వుంటే వప్రమాదం లో బాధితులకు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది కానీ ఇలాంటి వారికి ఎటువంటి సాయం లభించడం లేదుక్షతగాత్రులు ను ఆదుకొని మైన్ యజమానులు,ఆటో యజమానులునెల్లూరు జిల్లా సైదాపురం గ్రామం తహసీల్దార్ కార్యాలయం సమీపం .లో కూలీల తో వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది,ఈ ప్రమాదం లో ఇద్దరు తీవ్రంగా గాయ పడగా పలువురికి గాయాలయ్యాయి.. సైదాపురం నుండి జోగిపల్లికి మైనింగ్ లో పనిచేసేందుకు కూలీలతో వెళుతున్న ఆటో బోల్తా పడడం ఈ ప్రమాదం చోటుచేసుకుంది, క్షతగాత్రులను 108 లో గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు..గతనెల 26 వ తేదీన సైదాపురం మండలం లోనే మైనింగ్ లో పనిచేసేందుకు కూలీలతో వెళుతున్న ఆటో కలిచేడు వద్ద బోల్తా పడడం తో 10 మందికి పైగా గాయాల పాలయ్యారు... రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎంతో మంది కూలీలు ప్రాణాలు పోవడం,క్షతగాత్రులు గా మారడం,కొందరు కాళ్ళు చేతులు పోగొట్టుకుని దీర్ఘ కాలికంగా మంచంకే పరిమితం అయిపోతున్నారు,కుటుంబ పోషకులుగా ఇంటి పెద్ద గా ఉన్న వారు ఇలా నిస్సహాయ స్థితిలోకి వెళ్లిపోవడంతో వారి కుటుంబాలు రోడ్డున పడిపోతున్నాయి,,ఫిట్ నెస్ లేని ఆటోలు, నిబంధనలు పాటించని ఆటోలు,అనుభవం లేని ఆటో డ్రైవర్ లు,పట్టించుకొని ప్రభుత్వ అధికారులు,ఆదుకొని మైన్ యజమానులు తో ప్రమాదాలు జరిగినప్పుడు కూలీలు



బతుకులు,వారిని నమ్ముకున్న కుటుంబ సభ్యుల జీవితాలు చీకటిలో మగ్గిపోతున్నాయి.

# ప్రతి వారం నా తల్లి ఆశీస్సులతో అన్నదానం చేసి ఎంతో మంది గర్భిణీ స్త్రీల ఆకలి తీర్చండం నా పూర్వ జన్మ పుణ్యం

:- లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం శ్రీ రమానందన్.




లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ) మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు శ్రీమతి కీ,, శే,, రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం శ్రీ రమానందన్ ఈ రోజు (04/07/2025) దాదాపు 65 మంది మహిళలకు ఉచిత%శీ%గా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథా విధిగా నిర్వహించడం జరిగింది.కరణం శ్రీ రమానందన్ తల్లి పేరు మీద మాతృమూర్ధులకు(గర్భిణి లకు )భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్రమండలి పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీసీలను గుర్తించండి కూటమి ప్రభుత్వం.

## -పేరుకే బీసీల పార్టీ. -బీసీలను నట్టేట ముంచింది. -నియోజకవర్గ బీసీ సెల్ ప్రెసిడెంట్ రామాంజనేయులు.



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్). కూటమి ప్రభుత్వం బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేస్తున్నామని అన్ని రంగాల్లో కూడా ముందుకు తీసుకెళ్తున్నామని గత ఎన్నికల్లో అనేక హామీలను రూపించి నేడు బీసీలు అంటే ఏమాత్రం కూడా గౌరవం లేక గుర్తింపు లేక వారిపై దాడులు కూడా చేయిస్తున్నారని సంక్షేమ పథకాల అమలులో బీసీలకు ఏమాత్రం గుర్తింపు లేదని హిందూపురం నియోజకవర్గం బీసీ సెల్ ఇంచార్జ్ మానేంపల్లి రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీసీలకు తినలేని గుర్తింపు ఇస్తామని ఎన్నికల్లో ఎన్నో హామీలు గుప్పించి మోసం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బీసీలందరికి ప్రత్యేకమైన గుర్తింపు ఇస్తామని అందులో ముఖ్యంగా 50 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇస్తామని ఇలా నమ్మించి బీసీలను నట్టేట ముంచిందని ఆయన ధ్వజమెత్తారు. ఎన్నికల సందర్భంలోనే బీసీలు గుర్తుకొస్తారని గెలిచిన తర్వాత ఏమాత్రం కూడా బీసీల గురించి పట్టించుకోని దాఖలాలు లేవని కాబట్టి వెంటనే బీసీలకు తగిన గుర్తింపు అదే విధంగా గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం తీరుతామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 80 శాతం మంది బీసీలు ఓటు బ్యాంకు కలిగి ఉన్నారని అటువంటి బీసీలకు ఏమాత్రం ప్రాధాన్య కల్పించకుండా కేవలం మాయమాటలతో మోసం చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలు తీరులో బీసీలకు సంబంధించి గతంలో ప్రకటించిన విధంగా హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీలపై జరుగుతున్న దాడులను ఆయన గుర్తు చేశారు.బీసీలపై దాడులు చేస్తే సహించేది లేదని కూడా ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మహిళా బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పిస్తామని అప్పట్లో చెప్పిన హామీలన్నీ నీటి మూటలుగా మిగిలిపోయాయి అన్నారు. మా ప్రభుత్వంలో 45 సంవత్సరాల నుండి నా ప్రతి మహిళకు సంవత్సరానికి 18 వేల రూపాయలు అకౌంట్ లోకి వేసి డివిడి ద్వారా ఆదుకున్న ప్రభుత్వం వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు. ఆ సంక్షేమ పథకాలు తీరు ప్రభుత్వాలు కూడా చేయ లేరని మా జగనన్న చేసిన సంక్షేమ పథకాల్లో మీరు చేసి చూపించాలని ఆయన తెలిపారు. మా నాయకుడు చెప్పిన విధంగా మేనిఫెస్టోలో ప్రతి ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేసిన ఘనత మా ప్రభుత్వానికి దక్కుతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నేడు అన్ని రంగాల ప్రజలు వ్యాపారాలు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని పక్క రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యంగా హిందూపురం నియోజవర్గ ప్రాంతంలో బీసీలు అధికంగా ఉన్నారని కనీసం వారికి ఉపాధి కల్పించే విషయంలో కూడా సరైన సదుపాయాలు కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. దీంతోపాటు నిరుద్యోగ యువతీ యువకులకు పెన్షన్ అందిస్తామని చెప్పిన మాటలు కేవలం హామీలతోనే మిగిలిపోయాయన్నారు. చివరిగా రాష్ట్రంలో బీసీలకు గతంలో చెప్పిన విధంగా న్యాయం జరగకపోతే త్వరలో మా పార్టీ తరఫున పెద్ద ఎత్తున మా నాయకుని పిలుపుమేరకు ఆందోళనకు సిద్ధమవుతున్నామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు..

# అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు..

## -అల్లూరికి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వ

జంగారెడ్డిగూడెం, డివిజన్ ఇంచార్జ్ - నాగరాజు, జులై 4(శుభోదయం న్యూస్):
ఏలూరు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత స్దానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశం కోసం, ప్రజల కోసం ప్రతిఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటం కోసం అలుపెరగని కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు ధైర్యం, త్యాగనిరతి, నిరాడంబరత తరతరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. త్యాగశీలత, దేశంపట్ల గౌరవం, ఐక్యత, సమగ్రతల స్ఫూర్తిని ఇటువంటి మహనీయుల నుంచి యువత అందిపుచ్చుకుని ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి



ఎన్ ఎస్ కృపావరం,కలెక్టరేట్ పరిపాలనాధికారి నాంచారయ్య, కలెక్టరేట్ వివిధ విభాగాల్లోని సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## వికసిత్ స్వచ్ఛంద్రా విజన్ 2047 పై సమీక్ష సమావేశం

జంగారెడ్డిగూడెం, డివిజన్ ఇంచార్జ్ - నాగరాజు (శుభోదయం న్యూస్):
కె. ఆర్ పురం ఐటిడిఏ లో పోలవరం నియోజకవర్గం లోని 7 మండలాల అధికారులతో వికసిత్ స్వచ్ఛంద్రా విజన్ 2047 పై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. 7 మండలాల అభివృద్ధి పై చర్చించారు. వీటిలో మండలాల సమస్యలు, పరిష్కారాలు స్థానిక అవసరాలకు ప్రణాళిక ముందుకు తీసుకువెళ్ళాలన్నారు, ఉపాధికి సమబందించి అవకాశలు వచ్చేలా అంశాలను పొందుపరిచ్చాలన్నారు. ప్రధానంగా వ్యవసాయానికి సమబందించి పంటల సమస్యలు వీటికి సైన్స్ ల్యాబులు నిర్మించి రైతులను తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చేలా శిక్షణ, ప్రోడక్షన్ ఇచ్చే విధంగా ముందుకు సాగాలని, అలాగే చేనేత పనులు అభివృద్ధి చేయాలన్నారు.వేస్ట్ మేనేజమెంట్ కి సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సోలార్ ప్యానల్స్ లో, సోలార్ బోర్స్ ని రైతులకు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో 7 మండలాల అధికారులు పాల్గొన్నారు.

# హమాలీలకు పని భద్రతతో కూడిన చట్టం తేవాలి

**ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి**

**కె.వి రమణ డిమాండ్**

జంగారెడ్డిగూడెం, డివిజన్ ఇంచార్జ్ - నాగరాజు, జులై 4 (శుభోదయం న్యూస్): జంగారెడ్డిగూడెం గవర్నమెంట్ టింబర్ డిపో హమాలి ముఠా వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం ఎడ్లపల్లి బుజ్జి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా కేవీ రమణ మాట్లాడుతూ దేశంలో నాలుగు కోట్ల మంది పైగా హమాలి కార్మికుల ఉన్నారని దేశంలో రవాణా రంగంలో ఎగుమతి దిగుమతి చేస్తూ దేశం అభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తున్న హమాలీలకు ఏటువంటి చట్టబద్ధ సౌకర్యాలు లేవని వృద్ధాప్యం వరకు పనిచేసి వృద్ధాప్యంలో ఏటువంటి ఆదరణ లేకుండా కుటుంబ సభ్యులపై ఆధారపడి జీవించవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు హమాలీలకు పని భద్రత ఉపాధి భద్రత పిఎఫ్ ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్ తో కూడిన చట్టం తెస్తామని ఎన్నికల ముందు పార్టీలు వాగ్దానం చేయడమే కానీ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాల పైగా అవుతున్న ఇంతవరకు ఏటువంటి చట్టాలు అమలు చేయలేదని విమర్శించారు ఇప్పటికైనా భారతీయ పౌరులుగా హమాలీలకు చట్టబద్ధ రక్షణ కల్పించాలని రిటైర్మెంట్ అనంతరం జీవించే విధంగా పెన్షన్ విధానం కల్పించాలని ఈఎస్ఐ .పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు సంఘటిత అసంఘటితరంగా కార్మికుల సమస్యలపై ఉద్యోగ



కార్మిక సమస్యలపై ఈ నెల 9న జరుగు సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పింగిలి నాగేష్ వై సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జంగారెడ్డిగూడెం, డివిజన్ ఇంచార్జ్ - నాగరాజు, జులై 4 (శుభోదయం న్యూస్): కొయ్యలగూడెం మండలంలోని కన్నాపురం గ్రామంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా, ఎమ్మెల్యే గారు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం, ఆయన ప్రసంగిస్తూ అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను, ఆయన త్యాగ స్ఫూర్తిని, మరియు ఆజాదీ కోసం చేసిన పోరాటాన్ని ప్రజలకు గుర్తు చేశారు.అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య సమరయోధుడిగా గిరిజనుల హక్కుల కోసం చేసిన పోరాటం, త్యాగాలు ఇప్పటి యువతకు ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే తెలిపారు. గిరిజనులు తమ చరిత్రను, వారసత్వాన్ని గర్వంగా భావించాలన్నారు.ఈ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మండలంలో జరిగిన ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా, గౌరవంగా కొనసాగింది.

# జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో బస్సుల ప్రయాణం ప్రజల నరకయాతన



జంగారెడ్డిగూడెం, డివిజన్ ఇంచార్జ్ - నాగరాజు, జులై 4 (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పేరు మాత్రం గణం.. కానీ ఇక్కడ ఈ బస్సులలో ప్రయాణం చేయాలంటే నరకం చూస్తున్నారు ప్రయాణికులు. ప్రతినిత్యం ఎక్కడో ఒకచోట ఏదో ఒక బస్సు నడిరోడ్డు మీద ఆగిపోవడం ఈక్కడ పరిపాటి. కూటమి ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూ ఒకవైపు ప్రకటనలతో ఊదర కొడుతూ ఉంది. అయితే జంగారెడ్డిగూడెం నుండి ఏలూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు మార్గం మధ్యలో గేరు మార్చే సమయంలో గేర్ రాడ్ ఊడి డ్రైవర్ చేతుల లోకి వచ్చేసింది. ఇంకేముంది మార్గ మధ్యలో బస్సు ఆగిపోయింది. ఉదయం నుండి ఆఫీసులో, స్కూళ్లలో వివిధ పనుల నిమిత్తం తిరిగి తమ గమ్యస్థానాలకు ఎప్పుడు ఎప్పుడు వెళ్దామా అనుకున్న ప్రయాణికులలో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం అంటేనే ఎప్పుడు ఏ క్షణానికి ఏమవుతుందో తెలియని పరిస్థితిని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ ప్రయాణం సుఖమయం మరియు సురక్షితం అని కేవలం బస్సులు వెనకమాల రాయడానికి తప్పితే అక్కడ ఎటువంటి సురక్షితం సుఖమయం అనే మాటలు మాత్రం నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు ఈ సమస్యల గురించి తెలియజేసిన ఫలితం మాత్రం శూన్యం. ప్రతిరోజు ఏలూరు నుండి జంగారెడ్డిగూడెం వెళ్లేటప్పుడు బస్సుల్లో ఇదే సమస్య ఎదురవుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలం చెల్లిన బస్సులను గ్యారేజ్ లకే పరిమితం చేసి మంచి బస్సులను ఈ రోడ్డు ద్వారా తిప్పి ప్రయాణికుల కు భరోసా కల్పించాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ప్రయాణికులు.

# పోరాటాలకు నిరంతర స్ఫూర్తి అల్లూరి

జంగారెడ్డిగూడెం, డివిజన్ ఇంచార్జ్ - నాగరాజు, జులై 4 (శుభోదయం న్యూస్): అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో ఆయన సహచరులు మల్లుదొర, గంటందొర, అగ్గిరాజు, ఎండుపడాల్ తదితరులు (1922 నుంచి 1924 వరకు రెండేళ్ల పాటు) పాత తూర్పు గోదావరి, విశాఖ మన్యంలో జరిపిన తిరుగుబాటు%ొ% భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఒక చారిత్రక అధ్యాయంగా నిలిచిపోతుందని చరిత్రకారులు పేర్కొన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల వలస దోపిడీ, అమాయక ఆదివాసీలు గిరిజనులపై దౌర్జన్యాలు, దమనకాండకు వ్యతిరేకంగా సాగిన మహత్తర మన్య విప్లవ పోరాటమది.

పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం మోగల్లు గ్రామ వాస్తవ్యుడైన అల్లూరి (తల్లి పుట్టిల్లు విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంకి) సమీప కొవ్వాడ, భీమవరం, నర్సాపురం, రాజమండ్రి, కాకినాడ, విజయనగరంలో విద్యాభ్యాసం సాగింది. స్వాతంత్ర్య పోరాటం, 1917 సోవియట్ విప్లవం, కార్మిక వర్గరాజ్య ఆవిర్భావం ఆయనపై బలమైన ముద్ర వేశాయి. దేశ భక్తి కుటుంబం కావడంతో సహజంగానే మాతృదేశ భక్తితో బ్రిటీష్ సామ్రాజ్య వాదుల్ని, వారి దోపిడీని నరనరాన జీర్ణించుకుని తీవ్రంగా ద్వేషించాడు. అఖిల భారత కాంగ్రెస్ సభలకు హాజరయ్యాడు. దేశ పర్యటన చేసి పరిస్థితుల్ని నిశితంగా అధ్యయనం చేశాడు. ప్రజల స్థితిగతుల్ని ఆకళింపు చేసుకున్నాడు. తొలి దశలో గాంధీకి, కాంగ్రెస్‌కు అభిమానిగా ఉన్నా ఆ పోరాట పద్ధతుల ద్వారా స్వాతంత్ర్యం సిద్ధించదని కృతనిశ్చయానికి వచ్చి సాయుధ ప్రజా తిరుగుబాటు పంథా చేపట్టాడు.

అత్యంత హీన స్థితిలో జీవనం గడుపుతూ బ్రిటీష్‌వారి దుర్మార్గాలకు, దౌర్జన్యాలకు బలౌతూ దోపిడీకి గురౌతున్న మన్య ప్రజల విముక్తికి కంకణం కట్టుకున్నాడు. మన్యం బాట పట్టాడు. వారితో అతి సామాన్యుడిగా, నిరాడంబరుడిగ, ఒకడుగ కలగలిసిపోయాడు. గిరిజనుల నివాస ప్రాంత జీవన సమస్యలకు పరిష్కారం చెప్పి విద్య, మూలికా వైద్య, సేవ, సహాయ కార్యక్రమాలు చేసి ఆకట్టుకున్నాడు. ప్రజాభిమానం పొంది వారి చెడు అలవాట్లు మాన్పించాడు. ప్రజాపంథా పద్ధతిలో వారిని కూడగట్టి తిరుగుబాటుకు సమాయత్తం చేశాడు. కేవలం బాణాలు, ఉండీల్ రాళ్ళ దెబ్బల ద్వారా సాయుధులైన సామ్రాజ్యవాదుల పోలీసు, మిలటరీ బలగాలను ఎదుర్కొలేమన్న నిర్ణయానికి అనుభవ పూర్వకంగా వచ్చాడు. ప్రజా కార్యాచరణ ద్వారా ఆయుధాలు చేపట్టేలా చేశాడు. అవసరానికి ఆయుధాల కోసం పోలీస్ స్టేషన్లపై గిరిజన గెరిల్లా సైన్యంతో వరుస దాడులు (అడ్డతీగల, రాజ వొమ్మంగి, కృష్ణదేవి పేట, రంపచోడవరం) నిర్వహించి తుపాకులు, ఇతర ఆయుధాలు సమకూర్చుకున్నారు.

తొలి దశలో మన్య పోరాటం కొన్ని విజయాలు సాధించినా పరిమిత ప్రాంతంలో పరిమిత గెరిల్లా సైన్యంతో వందల, వేల బ్రిటీష్ సైన్యం అత్యాధునిక తుపాకులు, ట్యాంకులు, ఫిరంగుల ముందు నిలబడలేకపోయింది. గ్రామాలకు గ్రామాలు తగులబెట్టి ప్రజల్ని చిత్రహింసలపాలు చేసి కొందరు గెరిల్లా వీరుల్ని పొట్టన పెట్టుకుంది. క్రమంగా బ్రిటీష్ సైన్యం పైచేయి సాధించింది. రెండేళ్ళపాటు ప్రాణ త్యాగాలతో సాగిన ఈ విరోచిత మహత్తర ప్రతిఘటన, పోరాటం%ొ% విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజును 1924 మే 7న చెట్టుకు కట్టి కాల్చి చంపిన కొద్దిరోజుల అనంతరం ముగిసింది. ఎన్ని చిత్ర హింసలు, బాధలు పెట్టినా సామాన్య జనం, గిరిజనులు లొంగిపోకుండా అసమాన ధైర్యసాహసాలు కనబరిచారు. పోరాటాన్ని నడిపిన నాయకునిగ అధ్యయనం, ఆచరణ, అతి సామాన్య, నిరాడంబర జీవితం, త్యాగం, ప్రజాపంథాతో%ొ%ఎలాంటి ఎరలకు లొంగక ప్రాణ త్యాగానికి సైతం సిద్ధపడటం అల్లూరిలో చూస్తాం. అల్లూరి త్యాగం అజరామరం.

అల్లూరిని పాలకులు కీర్తిస్తున్నారు. అల్లూరి ఆశయాలకు మాత్రం తూట్లు పొడుస్తున్నారు. స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటిష్ పాలకులకు, ఎమర్జెన్సీలో కాంగ్రెస్‌కు లొంగుబాటును ప్రదర్శించిన వారికి వారసుడైన మోడీ చర్యలు ఆశ్చర్యం కల్గించేవి కాదు. మోడీ పలు సభల్లో అల్లూరిని కీర్తిస్తూ ఉపన్యసించారు. ఆకాశానికెత్తారు. కాని అల్లూరి సామ్రాజ్యవాదుల్ని నరనరాన ద్వేషించారు. వారిపై యుద్ధంలో ప్రాణాన్ని సైతం అర్పించారు. గిరిజనులను దోచుకోవడానికి వ్యతిరేకంగా వారి అటవీ హక్కులు, రక్షణ కోసం పోరాడారు. కాని నేడు మోడీ చేస్తున్నదేమిటి? గిరిజనులు, గిరిజనేతర పేదలు పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. లక్షల ఎకరాల అడవులు, పోడు భూముల నుండి గిరిజనులను ప్రాజెక్టుల (నీటి, టైగర్, ఏనుగులు) పేరుతో తరిమివేస్తున్నారు. అత్యంత విలువైన అటవీ ఖనిజ సంపద ఇనుము, బొగ్గు, బాక్సైటు, లేటరైట్ లను అదాని, అంబానీ తదితర కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ఆపరేషన్ ఖగార్ పేరుతో వందల మంది అమాయక గిరిజనులను కాల్చి చంపుతున్నారు. జైళ్ళు, చిత్రహింసలపాలు చేస్తున్నారు. తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారు. న్యాయ సహాయం అందక వేల మంది సంవత్సరాల తరబడి జైళ్ళలో మగ్గుతున్నారు. ప్రశ్నిస్తున్న వారి గొంతు నొక్కుతున్నారు. జైళ్ళపాలు చేస్తున్నారు. గోదావరి జిల్లాలు, విశాఖ, ఉత్తరాంధ్రకే కాకుండా రాష్ట్రానికి, దేశానికి తలమానికంగా ఉన్న తెలుగువారి హక్కు విశాఖ ఉక్కును అమ్మేస్తున్నారు. భారత దేశం దశాబ్దాలుగా అనుసరిస్తున్న అలీన విధానం నుండి మోడీ ప్రభుత్వం వైదొలుగుతూ సామ్రాజ్యవాదులకు ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదులకు లొంగిపోతోంది. వారికి జూనియర్ భాగస్వామిగా మారిపోయింది. క్యూబాపై అమెరికా ఆంక్షలను వ్యతిరేకించడం లేదు. అమెరికా వత్తాసుతో పాలస్తీనాపై ఇజ్రాయిల్ దుర్మార్గంగా దాడి చేస్తూ 60 వేల మంది పౌరులు, వృద్ధులు, మహిళలు, పసి పిల్లలను పొట్టన పెట్టుకున్నా పాలస్తీనాకు సంఘీభావం తెలపడం లేదు. సహాయం చేయడం లేదు. గతంలో పాలస్తీనాకు అండగా ఉండే వైఖరి నుండి వైదొలగింది. ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా విరుచుకుపడినా నోరు మెదపలేదు. అమెరికా మనపై పన్నుల యుద్ధం చేస్తున్నా, ఒత్తిడి తెస్తున్నా, మన రైతాంగాన్ని దేశీయ చిన్న పరిశ్రమలను దివాలా తీయిస్తున్నా మౌనమే. పైగా, పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసి సామ్రాజ్యవాద బహుళజాతి, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా లేబర్ కోడ్‌లు తెస్తున్నారు. మాటల్లో అల్లూరిని ఆకాశానికి ఎత్తుతూ%ొ%చేతల్లో సామ్రాజ్యవాద, దోపిడీ విధానాలతో%ొ%అల్లూరి స్ఫూర్తిని పాతాళానికి తొక్కుతున్నారు, దెబ్బతీస్తున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజా, గిరిజన వ్యతిరేక మోడీ విధానాలనే సమర్ధించటం సిగ్గుచేటు. అంటే ఆచరణలో వీరు కూడా అల్లూరి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నట్లే భావించాలి.

అల్లూరి స్ఫూర్తితో దేశాన్ని లూటీ చేస్తున్న సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్లకు వ్యతిరేకంగా పోరాడాలి. దేశ సంపదను కాపాడుకోవాలి. విశాఖ ఉక్కును, అడవులను, ఖనిజ సంపదను కార్పొరేట్ల పరం కాకుండా సంరక్షించుకోవాలి. గిరిజనులు,



పేదలు జీవించే హక్కుకు అందరం అండగా నిలవాలి. స్వాతంత్ర్య సమర యోధులు, వీరులు కలలుగన్న విధంగా ప్రజలందరికీ తిండి, బట్ట, ఇల్లు, విద్య, వైద్యం, ఉపాధి, సాంఘిక భద్రత, జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, అంతరాలు లేని సమాజం కోసం వారి స్ఫూర్తితో పోరాడాలి. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించాలి.

పార్లమెంటులో అల్లూరి విగ్రహం పెట్టి ఆయన కీర్తిని దేశానికి చాటాలి. పాఠ్యాంశాల్లో అల్లూరి జీవిత చరిత్రను చేర్చి విద్యార్థులకు స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి కల్గించాలి. మన్య పోరాట ప్రాంత చిహ్నాలను భద్రపరచి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలి.